తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
# ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | శుక్రవారం-25- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 59 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# పుట్టుకతో ప్రధాని మోదీ ఓబీసీ కాదు

- ఓబీసీల కోసం ప్రధాని మోదీ మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదు
- దేశం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే త్యాగాలు చేసింది : సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణలో కులగణన ఓ చరిత్ర: డిప్యూటీ సీఎం మల్లు

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

పుట్టుకతో ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ ఓబీసీ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓబీసీల కోసం ప్రధాని మోదీ మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదని కుండబద్దలు కొట్టారు. అయితే దేశం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే త్యాగాలు చేసిందని వివరించారు. గురువారం న్యూఢిల్లీలో కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ మోడల్ అంటే ఏమిటో తెలిపేందుకే ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నట్లు తెలిపారు.

మిగతా 2లో

## ఏపీ మరోసారి నీటిదోపిడీ

- ఏపీ యథేచ్ఛగా కృష్ణా జలాల మళ్లింపు
- తెలంగాణ ప్రాజెక్టులకు నీటి కొరత.. వాస్తవ పరిస్థితి
- టెలీమెట్రీల లోపాలు.. లెక్కలలో గందరగోళం
- ఇండెంట్లు లేకుండానే నీటి తరలింపు.. చర్యలపై విమర్శలు
- గతంలోని అవకతవకలు.. ఇప్పటికీ కొనసాగుతున్న న్యాయబద్ధతల లోపం

2లో



## కలెక్టర్లు.. బీ అలర్ట్

- లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలి
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. వర్షం దెబ్బకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో మాదాపూర్, మియాపూర్, నాలెడ్జ్ సిటీ ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. వర్షంతో పలు ప్రాంతాల్లో రోడ్లపైకి వరద నీరు చేరింది. హైటెక్ సిటీ ఫ్లైఓవర్‌పై వాహనాలు నిలిచిపోయాయి. ఒక వాహనం బ్రేక్‌డౌన్ కావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిరది.

మిగతా 2లో

## తెలంగాణ సచివాలయంలో మరోసారి ఊడిపడ్డ పెచ్చులు



- ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్గంలో ప్రమాదకర పరిస్థితి
- సిబ్బంది భయాందోళన.. మరమ్మత్తుల మధ్య పెరుగుతున్న ఆందోళన
- ఫిబ్రవరిలో కూడా చోటుచేసుకున్న పెచ్చులు కూలిన ఘటన
- నిర్మాణ లోపాలపై పెరుగుతున్న విమర్శలు
- షాపూర్‌జీ పల్లోంజీ సంస్థ స్పష్టం.. స్ట్రక్చర్‌కు హానీ లేదన్న వివరణ

2లో



## పెన్షన్‌ల పంపిణీలో టెక్నాలజీ వినియోగం అవసరం

- పెన్షన్‌ల పంపిణీలో నూతన టెక్నాలజీపై మంత్రి సీతక్క దృష్టి
- చేయూత పథకంపై సమీక్షా సమావేశం.. అధికారులకు మంత్రి సూచనలు
- మహిళల అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు, ఇంధిరా క్యాంటీన్ల ఏర్పాటు
- ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల ఆర్థిక స్వావలంబన
- అర్హులకు మాత్రమే పెన్షన్లు.. ఫేషియల్ రికగ్నైజేషన్ ద్వారా నిర్ధారణ
- పెన్షనర్ల బాధలు తెలుసుకోండి.. మానవ సేవకు ప్రాధాన్యత ఇవ్వండి

2లో

## తెలంగాణ సాధనలో జర్నలిస్టుల పాత్ర అసాధారణమైనది

- బీఆర్ఎస్ హయాంలో జర్నలిస్టుల హక్కులు కాలరాసిన తీరు బాధాకరం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వైరా, తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పోరాటం విస్మరించరానిదని, వారి పాత్ర అసాధారణమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రశంసించారు. గురువారం ఖమ్మం జిల్లా వైరాలో నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజేఐజేయూ) జిల్లా నాలుగో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

మిగతా 3లో






## మాజీ మంత్రి మల్లారెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు..

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)
తెలంగాణలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఇంటిపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఇంజినీరింగ్, మెడికల్ సీట్ల విషయంలో విద్యార్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లుగా ఆరోపణలు రావడంతో ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. విద్యార్థుల నుంచి వచ్చిన డబ్బుల విషయంలో ఆదాయ పన్నులో హెచ్చు తగ్గులను గుర్తించడంతో ఐటీ సోదాలు జరుగుతున్నట్టు సమాచారం. మల్లారెడ్డి కుటుంబ సభ్యులు ప్రీతి రెడ్డి, భద్ర రెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. ఐటీ అధికారుల తనిఖీలపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## పెరుగుతున్న మున్నేటి వరద ప్రవాహం..

- మున్నేటి వరద పరిస్థితిని మంత్రి తుమ్మల పరిశీలన
- అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు.. ప్రజల సహకారానికి పిలుపు
- పునరావాస కేంద్రాలకు సిద్ధంగా ఉండాలి.. ప్రజల రక్షణకు చర్యలు తీసుకోండి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మున్నేటి వరద ప్రవాహం అంతకంతకు పెరుగుతోంది. ఖమ్మంతోపాటు మున్నేటికీ ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తోండటంతో మున్నేరుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. నగరంలో మున్నేటి వరద ప్రవాహాన్ని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు.

మిగతా 3లో



## అట్టహాసంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా
- గులాబీ ఆర్చులు, ఫొటో ఎగ్జిబిషన్‌తో ప్రత్యేక ఆకర్షణ
- కేసీఆర్ ఆశీర్వాదం.. కేటీఆర్ కు తండ్రి ఆలింగనం
- పార్టీ నేతలతో కలిసి బర్త్‌డే కేక్ కట్ చేసిన కేటీఆర్

3లో



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తెలంగాణ సచివాలయంలో మరోసారి ఊడిపడ్డ పెచ్చులు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణ సచివాలయంలో మరోసారి పెచ్చులు విరిగిపడ్డాయి. భారీ వర్షానికి సీఎం రేవంత్ కాన్వాయ్ వచ్చే మార్గంలోనూ పెచ్చులు కూలాయి. పెచ్చులు ఊడి పడడంతో సచివాయం సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. కాగా, గత వారం రోజుల నుంచి సచివాలయానికి సిబ్బంది రిపేర్లు చేస్తున్నారు. సచివాలయంలో పెచ్చులు ఊడి పడుతున్న ఘటనలపై సచివాలయ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో తెలంగాణ సచివాలయలో పీవోపీ పార్టిషన్ స్వల్పంగా కూలింది. పెచ్చులు ఊడిపడ్డాయి. సీఎం ఛాంబర్ అంతస్తులో పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడి.. రామగుండం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కారుపై పడ్డాయి. కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పెచ్చులు ఊడిపడడంతో ఉద్యోగులు ఆందోళన చెందారు. పీఓపీ పెచ్చులు ఊడి పడటంతో అధికారులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఇటీవలే కొత్తగా నిర్మించిన తెలంగాణ సచివాలయం పీఓపీ కూలడం చర్చనీయాంశంగా మారింది. సచివాలయ నిర్మాణ లోపాలపై చర్చ జరుగుతోంది.

ఘటనపై స్పందించిన సచివాలయ నిర్మాణ సంస్థ

సెక్రటేరియట్ పెచ్చులు ఊడిన ఘటనపై షాపూర్‌జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ స్పందించింది. “ రెగ్యులర్ డిపార్ట్‌మెంట్ పనుల్లో భాగంగా కేబుల్, లైటింగ్ కోసం పనులు చేపట్టినట్లు పేర్కొంది. నిర్మాణం ప్రాబ్లం కాదని.. అది కాంక్రీట్ వర్క్ కాదని తెలిపింది. స్ట్రక్చర్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని.. ఊడి పడింది జీఆర్‌సీ ఫ్రేం. ఇటీవల లైటింగ్ కోసం, కొత్త కేబుల్స్ కోసం జీఆర్‌సీ డ్రిల్ చేస్తున్నారు.. దీంతో జీఆర్‌సీ డ్యామేజ్ అవుతుంది. స్ట్రక్చర్ నిర్మాణం పూర్తయి రెండేళ్లు అవుతోంది. ఎలాంటి నాణ్యత లోపం లేదు. మేము ఘటనపై రివ్యూ చేస్తున్నాం అని’’ ఆ సంస్థ వెల్లడించింది. తాజాగా, మరోసారి సచివాలయంలో పెచ్చులు ఊడడం చర్చాంశనీయంగా మారింది.

# పెన్షన్‌ల పంపిణీలో టెక్నాలజీ వినియోగం అవసరం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పింఛన్ అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. పెన్షన్లు అందించడం సామాజిక బాధ్యతని మంత్రి ఉద్ఘాటించారు. చేయూత పెన్షన్ల పంపిణీపై ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూకి సెర్ప్ సీఈవో దివ్య, దేవరాజన్, డైరెక్టర్ గోపీ, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. పేదరిక నిర్మూలన కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు ఇస్తున్నామని వెల్లడించారు. ప్రమాద బీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు మంత్రి సీతక్క.

15 సంవత్సరాల వయస్సు నుంచే మహిళా సంఘాల్లో సభ్యులుగా అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం బాగుపడుతుందని ఉద్ఘాటించారు. ఆర్టీసీలో 200 కోట్ల మహిళా ప్రయాణాలు జరిగాయంటే.. మహిళలకు ఫ్రీ బస్సు బాగా ఉపయోగపడుతోందని స్పష్టం చేశారు. మహిళలు ఫ్రీ బస్ ఎక్కడమే కాదని.. వారిని ఆ బస్సులకు ఓనర్లను చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. పేదరికం తగ్గించకపోతే సమాజంలో అంతరాలు పెరుగుతాయన్నారు మంత్రి సీతక్క.

నిజమైన లబ్ధిదారులకు పింఛన్లు చేరే విధంగా అధికారులు కఠిన నిబంధనలు అమలు చేయాలని సూచించారు. అనర్హులు పెన్షన్ తీసుకుంటే పేదవారికి అన్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు. సాంకేతిక కారణాలతో పింఛన్లు ఆలస్యమయితే ముందే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫేషియల్ రికగ్నైజేషన్ ద్వారా అర్హులకే పింఛన్లు అందుతున్నాయని స్పష్టం చేశారు. ప్రతీ నెల రూ.1000 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. పిల్లలు వదిలేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షనే చేయూతని.. అదే వారి ధైర్యమని ఉద్ఘాటించారు. ఈ క్రెడిట్ అంతా ఐఏఎస్ దివ్యకే దక్కుతుందని... అలాగే ప్రతీ అధికారి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అధికారులు పెన్షనర్ల కష్టసుఖాలు తెలుసుకోవాలని.. మానవ సేవే మాధవ సేవని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



# పుట్టుకతో ప్రధాని మోదీ ఓబీసీ కాదు

(మొదటి పేజీ తరువాయి)

భారత్ జోడో యాత్రలో కుల గణనపై రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన సర్వే చేశామన్నారు. దేశానికి ఒక దశ దిశను చూపించేలా ఈ కుల గణన సర్వే చేపట్టామని ఆయన వివరించారు. దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన ప్రక్రియ నిర్వహించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం దిగి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**తెలంగాణలో కుల గణన ఓ చరిత్ర: డిప్యూటీ సీఎం మల్లు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కుల గణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాహుల్ హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేపట్టామని వివరించారు. అందుకు తగ్గట్లుగా ఎవరి జనాభా ఎంత అనేది తేల్చామన్నారు. తెలంగాణలో కుల గణన ఓ చరిత్ర అని ఆయన అభివర్ణించారు. కుల గణనతో దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. దాదాపు 2 లక్షల మంది సిబ్బందితో 50 రోజుల్లో ఈ సర్వే నిర్వహించామని వివరించారు. తెలంగాణ మొత్తాన్ని బ్లాక్‌లుగా విభజించి సర్వే నిర్వహించామని చెప్పారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా కుల గణన సర్వే చేపట్టామని తెలిపారు. 150 ఇళ్లకు ఒక్కో ఎన్యుమరేటర్‌ను నియమించి ఈ సర్వే చేపట్టామని పేర్కొన్నారు. విస్తృత సంప్రదింపులతో కుల గణన సర్వే సాకారం చేశామన్నారు. కుల గణన సర్వేను తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిందని చెప్పారు. అసెంబ్లీ అనుమతితో రిపోర్ట్‌పై నిపుణుల కమిటీ సైతం వేశామని చెప్పారు. నిపుణుల కమిటీ కొన్ని కీలక సూచనలు చేసిందన్నారు. ఈ కమిటీ సూచనలపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

# కలెక్టర్లు.. బీ అలర్ట్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



వర్షపు నీటితో ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం నెలకొంది. మియాపూర్ ఆల్విన్ కాలనీ బొల్లారం చౌరస్తా వరకు వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండి వరదనీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. భారీ వర్షసూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. వర్షాలు, వరదలతో ఎలాంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# ఏపీ మరోసారి నీటిదోపిడీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణకు ఏపీ మరోసారి దగాచేస్తున్నది. మన నీటిహక్కులకు గండికొడుతూ కృష్ణా జలాలను బాబు సర్కారు యథేచ్ఛగా మళ్లించుకు పోతున్నది. ఈ ఏడాది జూన్ మొదటి వారం నుంచే కృష్ణా బేసిన్‌లో వరద ప్రవాహాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికీ, లక్షల క్యూసెక్కుల్లో వరద కొనసాగుతుండగా, వచ్చిన వరదను వచ్చినట్టుగా రాయలసీమకు తరలి స్తున్నది. జూరాల వైపు నుంచి 275 టీఎంసీలు, తుంగభద్ర నుంచి 65 టీఎంసీలు పోయినాక కూడా శ్రీశైలం నుంచి పూర్తిస్థాయిలో వదిలితే నాగార్జునసాగర్ ఎప్పుడో నిండిపోవాలి. కానీ, ఏపీ వైపు ఉన్న పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, హంద్రీనీవాతోపాటు సుంకేసుల జలాశయం నుంచి కేసీ కెనాల్ ద్వారా మొత్తంగా సుమారు 100 టీఎంసీల నీటిని తరలించుకుపోయినట్టు అనధికారిక సమాచారం.

శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్ ఆధారంగా నిర్మించిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ ద్వారా 44,000 క్యూసెకులు తరలించుకునే సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం 40వేల క్యూసెక్కులను తరలిస్తున్నారు. ఇక కర్నూలు జిల్లా ముచ్చుమర్రి వద్ద ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని నిర్మించారు. శ్రీశైలం జలాశయంలోని 798 అడుగుల నీటిని పంపింగ్ చేయడానికి ఈ పథకాన్ని ప్రతిపాదించారు. కేసీకెనాల్ కింద 49,440 ఎకరాల ఆయకట్టు అవసరాలను తీర్చడానికి ఈ పథకం ఉపయోగపడుతుంది. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు రాయలసీమ ప్రాంతంలో పొడవైన కాలువ. శ్రీశైలం జలాశయం నుంచి వరద నీటిని మళ్లించి, సాగునీరు, తాగునీటిని అందించడానికి ఈ ప్రాజెక్టును రూపొందించారు. కాలువ మొదటి దశ మల్యాల వద్ద మొదలై, రాయలసీమలోని నాలుగు జిల్లాల్లోనూ పారుతుంది. ప్రస్తుతం రెండు నదుల నుంచి ఆయా కాలువలకు నీటిని మళ్లిస్తున్నారు.

**మన ప్రాజెక్టులు వెలవెల**

కృష్ణా, తుంగభద్ర నదులకు ఈ ఏడాది మే చివరి వారంలో వరద ప్రవాహం మొదలైంది. ఏపీ వైపు తుంగభద్ర, కృష్ణా నదులపై భారీ ఎత్తుపోతల పథకాలు ఉన్నప్పటికీ, తెలంగాణ వైపు మాత్రం ఉమ్మడి పాలమూరు జిల్లాలో తుంగభద్రపై ఒకటి, జూరాల నుంచి శ్రీశైలం వైపు మరొకటి ఉన్నాయి. తుంగభద్రపై కర్ణాటక ప్రాంతంలో ఆర్డీఎస్ ఆనకట్ట నిర్మించారు. కర్ణాటక నుంచి మొదలయ్యే ఈ కాలువ పొడ వు 143 కిలోమీటర్లు. అలంపూర్ నియోజకవర్గంలో ఈ కాలువ 60 కిలోమీటర్ల పొడవున ఉంటుంది.

రోజుకు తుంగభద్ర నుంచి 600 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో నిర్మించిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సాగు, తాగునీటి కోసం ఉద్దేశించినది. అయితే, వరద సమయాల్లో కేవలం 1,500 క్యుసెక్కుల నీటిని వదులుతారు. ఏడాది 40 రోజుల వరకు నీటిని విడుదల చేయకుండా నిలిపివేయడంతో విమర్శలొచ్చాయి. మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరికల నేపథ్యంలో జూలై 8న నీళ్లు విడుదల చేశారు. ఇప్పటివరకు మూడు టీఎంసీల నీటిని మాత్రమే ఈ ఎత్తిపోతల నుంచి వినియోగించుకోగలిగాం. దాని సామర్థ్యం రోజుకు 1,500 క్యూసెకులు.

**నీటి లెక్కలు తేల్చేవారేరీ?**

వాస్తవానికి, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ వద్ద నీటి విడుదల గణాంకాల నమోదుకు టెలీమెట్రీల వ్యవస్థను మొదటి దశలో 2018లోనే ఏర్పాటుచేశారు. అయితే, ఈ వ్యవస్థ ఏమాత్రం సవ్యంగా లేదని కేఆర్‌ఎంబీ ఏర్పాటుచేసిన కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. పోతిరెడ్డిపాడు దిగువన 600వ మీటర్ వద్ద ఏర్పాటుచేయాల్సిన టెలిమెట్రీలను ఏకంగా 12.26 కిలోమీటర్ వద్దకు మార్చారని, ఆ పాయింట్ సరికాదని, అక్కడ అమర్చిన నాన్ కాంటాక్ట్ రాడార్ వెలాసిటీ సెన్సార్ కూడా అంత అనువైనది కాదని స్పష్టంచేసింది. నాగార్జునసాగర్, శ్రీశైలం వద్ద తప్ప మిగిలిన ఎక్కడా టెలీమెట్రీలు కచ్చితమైన నీటిప్రవాహ సామర్థ్యాన్ని సూచించడం లేదని తెలిపింది. అనువైన ప్రాంతాల్లో, అనువైన సెన్సార్లను ఏర్పాటుచేయాలని సిఫారసు చేసింది. దీంతో టెలీమెట్రీలు అందుబాటులోకి వచ్చే వరకూ ఇరు రాష్ట్రాల అధికారుల ఆధ్వర్యంలోని జాయింట్ ఇన్‌స్పెక్షన్ టీమ్‌లు లెక్కగట్టిన నీటి గణాంకాలనే అధికారికంగా పరిగణనలోకి తీసుకోవాలని అప్పుడే నిర్ణయించారు.

నాటినుంచీ జాయింట్ ఇన్‌స్పెక్షన్ టీమ్ అందజేస్తున్న గణాంకాలను ఎప్పటికప్పుడు కేఆర్‌ఎంబీ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తూ వస్తున్నది. అయితే, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో టీడీపీ సరారు వచ్చాక మాన్యువల్‌గా కూడా గణాంకాలను తీసుకోవడం లేదని, ఏపీ ఇచ్చిన లెక్కలనే బోర్డు నమోదుచేస్తున్నదని అధికారులు చెప్తున్నారు. జూరాల నుంచి శ్రీశైలం వైపు వస్తున్న వరదను ఏపీ తరలించకొనిపోతున్నా ఆ లెకలను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, శ్రీశైలం నీటిపారుదల అధికారులు పరిగణనలోకి తీసుకోవడం లేదని అంటున్నారు.

**ఇండెంట్, ఆర్డర్ లేకుండానే తరలింపు**

ఇండెంట్లు లేవు. త్రిసభ్య కమిటీ చర్చల్లేవ్. నీటి విడుదల ఆర్డర్లు లేవు. అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యథేచ్ఛగా కృష్ణా జలాల తరలింపును అప్పుడే ప్రారంభించింది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ నుంచి 23 టీఎంసీలను మళ్లించగా, తాజాగా నాగార్జునసాగర్ కుడికాలువ నుంచి జలాల మళ్లింపునకు పూనుకున్నది. ఏపీని నిలువరించాలంటూ తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు, నీటి మళ్లింపును ఆపాలంటూ ఏపీ సర్కారుకు కేఆర్‌ఎంబీ లేఖలు రాసి చేతులు దులుపుకున్నాయి తప్ప తీసుకున్న చర్యలు శూన్యం. వాస్తవానికి, ప్రతి నీటి సంవత్సరం అంటే జూన్ 1 నుంచి మే 31 వరకు ఉమ్మడి రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఏ రాష్ట్రం ఏ మేరకు వినియోగించుకోవాలనేది త్రిసభ్య కమిటీ నిర్ణయిస్తుంది.

బోర్డు సభ్య కార్యదర్శి, ఇరు రాష్ట్రాల ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్)లతో కూడిన ఈ కమిటీ ప్రతి ఏటా సీజన్లవారీగా ఎప్పటికప్పుడు సమావేశాలను ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. రాష్ట్రాల డి మాండ్లను, అందుబాటులో ఉన్న నీటినిల్వలను పరిగణనలోకి తీసుకొని ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలను కేటాయించాల్సి ఉంటుంది. ఆ మేరకు ప్రాజెక్టుల ఔట్‌లెట్ల నుంచి నిర్ణీత సమయంలో నీటిని విడుదల చేస్తూ బోర్డు ఆర్డర్ జారీ చేస్తుంది. కానీ, ఈ ఏడాది నీటి సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు త్రిసభ్య కమిటీ సమావేశం జరగలేదు. ఇరు రాష్ట్రాలూ నీటి ఇండెంట్లను బోర్డుకు సమర్పించలేదు. కానీ, ఏపీ ప్రభుత్వం మాత్రం అప్పుడే శ్రీశైలం నుంచి కృష్ణా జలాల మళ్లింపునకు పూనుకున్నది.

**చోద్యం చూస్తున్న బోర్డు**

ఇండెంట్ లేకుండా, నీటి విడుదల ఉత్తర్వులు లేకుండా ఏపీ జలాల మళ్లింపు చేపట్టినా కేఆర్‌ఎంబీ చోద్యం చూస్తున్నది. 20 రోజులుగా ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నది. ఏపీ జలాల మళ్లింపుపై తాజాగా తెలంగాణ ప్రభుత్వం బోర్డుకు ఫిర్యాదు చేసింది. ఏపీని నిలువరించాలని కోరుతూ లేఖ రాసింది. దీనిపై స్పందించిన బోర్డు.. తెలంగాణ రాసిన లేఖను ఉటంకిస్తూ నీటి మళ్లింపును నిలిపేయాలని మొక్కుబడిగా ఏపీకి లేఖ రాసింది. అంతేతప్ప, నీటి మళ్లింపును నిలువరించే దిశగా బోర్డు ఎలాంటి చర్యలకూ పూనుకోలేదు. గత సంవత్సరం సైతం ఇలాగే వ్యవహరించింది. గత నీటి సంవత్సరంలో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒక్క పోతిరెడ్డిపాడు ద్వారానే ఎనిమిది నెలల కాలంలోనే ఏపీ 240 టీఎంసీలకుపైగా జలాలను పెన్నా బేసిన్‌కు మళ్లించింది. దిగువన నాగార్జున్‌సాగర్ వద్ద కుడికాలువ, పంప్‌హౌజ్ ద్వారా కూడా కృష్ణా జలాలను ఏపీ నిరంతరాయంగా తరలిస్తూనే ఉన్నది. మొత్తంగా 650 టీఎంసీలకు పైగా జలాలను ఏపీ తరలించినట్టు అధికారిక గణాంకాలే తేటతెల్లం చేస్తున్నాయి. మళ్లిస్తున్న జలాలకు సంబంధించిన లెక్కలనూ కచ్చితంగా వెల్లడించని దుస్థితి నెలకొన్నది.





# తెలంగాణ సాధనలో జర్నలిస్టుల పాత్ర అసాధారణమైనది

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "తెలంగాణ ఉద్యమం సమయంలో నిజాన్ని నిర్భయంగా ప్రచారం చేసిన జర్నలిస్టులు, అనంతరం గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వాక్ స్వాతంత్ర్యం కోల్పోయారు. అణచివేతకు లోనయ్యారు. అప్పుడు నేనూ ఆ పార్టీలోనే ఉన్నా...జర్నలిస్టులకు తగిన న్యాయం చేయలేకపోయానని ఆవేదన కలిగింది" అన్నారు. దొరల పాలనను తుడిచిపెట్టి ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావడంలో పాత్రికేయుల కృషి మరువలేనిదని ఆయన గుర్తు చేశారు.

ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిశీలిస్తోందని, అక్రిడిటేషన్ కార్డులపై వచ్చే వారం నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఆ తర్వాత హెల్త్ కార్డుల అంశాన్ని కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇండ్ల స్థలాల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఉన్నందున ముందడుగు పడలేకపోతున్నామని, అయినప్పటికీ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.

హైదరాబాద్‌లో జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యను ప్రభుత్వం పరిష్కరించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలోనూ అదే తరహాలో ముందుకు వెళ్లాలనే దృష్టితో తానే స్వయంగా ప్రయత్నించానని, అయితే న్యాయ పరిమితుల కారణంగా ఆగిపోయిందన్నారు. "ఒకసారి మొదలుపెట్టిన పని మళ్లీ ఆగిపోకుండా, పూర్తి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది. జర్నలిస్టులను తాను మర్చిపోలేను, విస్మరించలేను" అని మంత్రి స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, రాగమయి దయానంద్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, జిల్లా అధ్యక్షుడు రాం నారాయణతో పాటు వివిధ మండలాల నుంచి వచ్చిన వందలాది మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. సభలో జర్నలిస్టుల సమస్యలపై గళమెత్తిన తీరు ప్రభుత్వం దృష్టిని ఆకర్షించింది.

## పెరుగుతున్న మున్నేటి వరద ప్రవాహం..

(మొదటి పేజీ తరువాయి)

మున్నేటి వరద పరిస్థితిని పరిశీలించి అక్కడి నుంచే అధికారులతో మాట్లాడారు మంత్రి తుమ్మల నాగేశ్వరావు. జిల్లా కలెక్టర్ అనుదీప్, ఉన్నతాధికారులతో మాట్లాడి యంత్రాంగమంతా అప్రమత్తం కావాలని ఆదేశించారు.

గత ఏడాది కనీవిని ఎరుగని రీతిలో మున్నేటికి వరద ముప్పు రావడంతో వందలాది మంది నిరాశ్రయులుగా మారారని చెప్పుకొచ్చారు. మళ్లీ అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మున్నేటి పరివాహ ప్రాంతాల ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ కోసం చేపట్టాల్సిన అన్ని రకాల చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులకి మార్గనిర్దేశం



చేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదని.. అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ధేశించారు. వర్షాల పరిస్థితి ఎలా ఉంది.. మున్నేటికి వరద ప్రవాహం ఏవిధంగా కొనసాగుతోందనే విషయంపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్ష జరపాలని ఆదేశించారు. అత్యవసర సమాచారాన్ని తనతోపాటు ప్రభుత్వ యంత్రాంగానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు.

# అట్టహాసంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను గురువారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని నియోజకవర్గాల నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ భవన్‌ను గులాబీవర్ణంలో ముస్తాబు చేసి, కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ సంప్రదాయబద్ధమైన ఆర్చిని ఏర్పాటుచేశారు. గులాబీ బెలూన్లు, తోరణాలు, పూలమాలలతో అందంగా అలంకరించారు.

భవన్ ఎదుట, సమీపంలో పెద్ద ఎత్తున అభిమానులు కేటీఆర్ బర్త్‌డే ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కేటీఆర్ ఉద్యమ ప్రస్థానం, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆయన అభివృద్ధి కార్యక్రమాల చిత్రాలతో ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. చిన్ననాటి నుంచి ఈనాటి వరకు కేటీఆర్ జీవితంలోని ప్రధాన ఘట్టాలను ఆవిష్కరించేలా భవన్ ప్రాంగణంలో డాక్యుమెంటరీని ప్రదర్శించారు. పార్టీ నాయకులు కేటీఆర్ కోసం పెద్ద పెద్ద బర్త్ కేక్‌లను తీసుకొచ్చారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో తెలంగాణభవన్‌లో కేటీఆర్ అడుగుపెట్టగానే 'హ్యాపీ బర్త్ డే కేటీఆర్ అన్న' అంటూ పార్టీ శ్రేణులు చేసిన నినాదాలు మిన్నంటాయి. తనయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ఆశీస్సులను అందించి, ఆలింగనం చేసుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ఆశీస్సులను అందించి, ఆలింగనం చేసుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



తన పుట్టిన రోజు సందర్భంగా పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ శ్రేణులు, అభిమానుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని కేటీఆర్ తెలిపారు. కిక్కిరిసిన పార్టీ శ్రేణులు, అభిమానుల కోలాహలం నడుమ కేటీఆర్ తెలంగాణ భవన్‌లోని సమావేశ హాలులోకి అడుగుపెట్టారు. శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితర నేతల సమక్షంలో భారీ బర్త్‌డే కేక్‌ను కేటీఆర్ కట్‌చేశారు. అనంతరం మాజీ మంత్రులు, నేతలు కేటీఆర్‌కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు చెప్పడానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనపై చూపే ప్రేమ, ఆశీర్వాదాలతో తాను మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు.

కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ముఠా గోపాల్, అనిల్‌జాదవ్, కోవా లక్ష్మి, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ బండ ప్రకాశ్, మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గాదరి కిశోర్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, మహే శ్ బిగాల, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చంద్రావతి, రాష్ట్ర కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు దేవీప్రసాద్, రవికుమార్‌గౌడ్, ఆంజనేయ గౌడ్, రాకేశ్, వాసుదేవరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రజినీ, ప్రతాప్‌రెడ్డి, భిక్షపతి, నర్సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, క్యామ మల్లేశ్, నాయకులు తుల ఉమ, సాయికిరణ్‌యాదవ్, జాన్సన్‌నాయక్, రామచంద్రునాయక్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, అభిలాశ్, గాంధీనాయక్, విజయ్‌కుమార్, తుంగ బాలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్‌డే వేడుకలను గురువారం ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. అమెరికాలోని టెక్సాస్ రాజధాని ఆస్టిన్‌లో బీఆర్ఎస్ యూఎస్ఏ ఎన్ఆర్ఐ సెల్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేట్ కట్ చేశారు. కేటీఆర్ కటౌట్లను ప్రదర్శిస్తూ పుట్టినరోజు గ్రీటింగ్స్ చెప్పారు. బీఆర్ఎస్ యూకే శాఖ ఉపాధ్యక్షుడు హరిగౌడ్ నవాపేట ఆధ్వర్యంలో లండన్‌లో కేక్ కట్ చేశారు. పెద్దసంఖ్యలో ఎన్నారైలు హాజరయ్యారు. 'లాంగ్‌లివ్ రామన్న' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూకే శాఖ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, నాయకులు సత్యమూర్తి చిలుముల, రవికుమార్ రెటినేని, అశోక్‌గౌడ్ దూసరి, రత్నాకర్ కడుదుల తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ సౌతాఫ్రికా శాఖ అధ్యక్షుడు నాగరాజు గుర్రాల ఆధ్వర్యంలో జోహెన్స్‌బర్గ్‌లో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన ఎన్నారైలు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఎన్నారైలు నరేందర్‌రెడ్డి, హరీశ్‌రంగా, జ్యోతి వాసిరెడ్డి, జైవిష్ణు గుండా పాల్గొన్నారు. మలేషియా తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేటీఆర్ బర్త్‌డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.



## సమాజాన్ని చైతన్య పరిచేది జర్నలిస్టులే

- వారు ప్రభుత్వానికి, ప్రజలకు వారదులు
- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టీఎంజెఫ్)రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్

హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:

దేశవ్యాప్తంగా జర్నలిస్టుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం జాతీయ జర్నలిస్టుల భద్రత చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం (టిఎంజేఎఫ్)రాష్ట్ర అధికార ప్రతినిధి పెండెల సుమన్ అన్నారు గురువారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు సమీపంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం (టీఎంజేఎఫ్) రాష్ట్ర 2వ మహాసభల గోడ పత్రికను మాదిగ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం నలుమూలల ఏ సంఘటన జరిగిన ప్రజలకు వివిధ ప్ర సారమాధ్యమాల ద్వారా సమాజానికి చేరవేస్తూ ప్రజల్ని చైతన్య పరుచడంలో అత్యంత కీలక పాత్ర వహించేది జర్నలిస్టులే అని పేర్కొన్నారు చారిత్రాత్మక క్రమంలో మొదటి జర్నలిస్టు మాదిగనేనని సగర్వంగా ప్రకటించారు, రాష్ట్రంలో జాతీయస్థాయిలో నూతన మీడియా పాలసీని ప్రభుత్వం ప్రకటించి జర్నలిస్టులను ఆదుకోవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డాడు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్ష,కార్యదర్శి లు సందెల రాజు,కోడెపాక భాస్కర్, జిల్లా నాయకులు, పెండ్యాల శ్రీనివాస్, చుక్క సతిష్, దామెర ప్రవీణ్, హన్మకొండ విజయ్ కుమార్ బొచ్చు సీను దినేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

## చైనాకు భారత్ టూరిస్టు వీసాలు

ఈ వారం నుంచి చైనా జాతీయులకు భారతదేశ పర్యాటక వీసాల జారీ ప్రక్రియ ఆరంభవుతుంది. ఐదేళ్ల తరువాత ఈ టూరిస్టు వీసాల పునరుద్ధరణ నిర్ణయానికి ఆమోదం తెలిపారు. దీని మేరకు ప్రభుత్వం బుధవారం ప్రకటన వెలువరించింది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల సజావు ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గల్వాన్ లోయలో ఇరుదేశాల సైనికుల ఘర్షణ తరువాతి క్రమంలో భారత్ చైనా మధ్య సంబంధాలు బెడిసికొట్టాయి. కోవిడ్ మహమ్మారితో 2020లో భారతదేశం చైనా నుంచి పర్యాటకుల రాకపై నిషేధం విధించింది. తరువాత ఈస్టర్న్ లద్ధఖ్ ఘర్షణతో ఈ ఆంక్షలు కొనసాగాయి. ఇప్పుడు ఈ నిషేధం తొలిగిపోయిందని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. గురువారం నుంచి చైనా జాతీయులు భారతీయ టూరిస్ట్ వీసాలకు దరఖాస్తు చేసుకోవచ్చునని బీజింగ్‌లోని భారతీయ రాయబార కార్యాలయ వర్గాలు ప్రకటించాయి. ఈ పరిణామంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ హర్షం వ్యక్తం చేసింది. ఇరుదేశాల మధ్య ప్రజల రాకపోకలకు ఇది దారితీస్తుందని ప్రకటనలో తెలిపారు.

## స్టేషన్ ఘనపూర్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- తొలిచేపట్టిన అభివృద్ధికి కేటీఆర్ దూరదృష్టే పునాది
- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని స్టేషన్ ఘనపూర్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరై ఉత్సాహభరితంగా పాల్గొన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కేక్ కట్ చేసి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "కేటీఆర్ రాష్ట్రానికి దిశానిర్దేశం చేస్తున్న యువ నాయకుడు. అభివృద్ధి, ఆధునికత, ప్రజా సేవ అనే మూడింటినీ



సమపాళ్లలో నడిపిస్తూ తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపారు. ఐటీ, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల్లో రాష్ట్రానికి కేటీఆర్ నేతృత్వంలో వచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది" అన్నారు.

అదేవిధంగా, స్టేషన్ ఘనపూర్‌కు మున్సిపాలిటీ హోదా, పట్టణ అభివృద్ధికి వచ్చిన భారీ నిధుల కేటాయింపు వంటి ప్రతీ అంశం ఆయన దూరదృష్టికి నిదర్శనమని రాజయ్య తెలిపారు. ప్రజల కోసం నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తున్న కేటీఆర్‌కు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మహిళా శ్రేణులు, యువజన విభాగం కార్యకర్తలు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కేటీఆర్ సేవలను స్మరించుకుంటూ పూలతో, గీతాలతో జన్మదినోత్సవాన్ని ఉత్సవంగా మార్చారు.

## చిల్పూర్ మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- చిన్నపెండ్యాలలో మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్

చిల్పూర్, తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా చిల్పూర్ మండలంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. మండల కమిటీ ఆధ్వర్యంలో చిన్నపెండ్యాల గ్రామంలో స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి,హర్షాతిరేకంగా జన్మదినాన్ని నిర్వహించారు.

కేటీఆర్ నాయకత్వం రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తుందని, ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం గర్వకారణమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కేటీఆర్ ఇచ్చే ప్రేరణతో బీఆర్ఎస్ కార్యకర్తలు మరింత చురుకుగా పని చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జులు మాలోతు రమేష్ నాయక్, చిట్యాల దయాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నష్కల్ గ్రామ అధ్యక్షుడు ఆరూరి స్వామి, ఆరూరి రవిచందర్, ఇల్లందుల వెంకట స్వామి, మోటం రాములు, గోపాల్ స్వామి, లోడం రవీందర్, షాగా వెంకటేష్, తాళ్లపెల్లి క్రాంతి కుమార్, గంగుల రవీందర్ రెడ్డి, మర్రి శ్రీధర్, చొక్కాయ,



శ్రీను, రవి, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొట్లపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోసం ఢిల్లీలో కడియం కావ్య

- ఖర్గే, రాహుల్ గాంధీతో తెలంగాణ పార్లమెంటరీ బృందం సమావేశం

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:

బీసీ రిజర్వేషన్ బిల్లుకు దేశవ్యాప్తంగా మద్దతును సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాల్లో భాగంగా, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఢిల్లీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో తెలంగాణ ఎంపీల బృందం ఐఎన్డియా కూటమి మిత్రపక్షాల మద్దతును కలగజేసేందుకు విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తోంది.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీని తెలంగాణ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో కలిసి డాక్టర్ కడియం కావ్య కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బీసీ వర్గాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రిజర్వేషన్ బిల్లుపై పార్లమెంట్ స్థాయిలో సహకారం అందించాలని కేంద్ర నాయకత్వాన్ని తెలంగాణ బృందం కోరింది. దీనికి ముందుగా బిల్లుపై ప్రత్యేకంగా రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను కూడా మిత్రపక్షాల ఎంపీలకు వివరించేందుకు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతికి ఇది ఒక చారిత్రక అవకాశంగా అభివర్ణిస్తూ, దీనికి అన్ని రాజకీయ పార్టీల మద్దతు అవసరమని కడియం కావ్య తెలిపారు. రాష్ట్రం తరఫున, పార్లమెంటులో ఈ బిల్లుకు గట్టి వంతు మద్దతు సేకరించేందుకు తన వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రోడ్ల నిర్మాణానికి రూ. 8 కోట్లకుపైగా వ్యయం

ఖమ్మం రూరల్, తెలంగాణ ముచ్చట్లు:



గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. గురువారం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి మాట్లాడారు.

రూ. 3.52 కోట్ల వ్యయంతో గొల్లగూడెం నుంచి రామన్నపేట వరకు, రూ. 63 లక్షలతో పల్లెగూడెం నుంచి మంగళగూడెం, ఊటవాగు తండా వరకు, రూ. 75 లక్షలతో ఊటవాగు తండా నుంచి ఆకేరు వరకు, రూ. 1.65 కోట్లతో మంగళగూడెం నుంచి సర్వే నం. 272 వరకు, రూ. 2.20 కోట్ల వ్యయంతో కొత్తూరు నుంచి లఖావత్ తండా వరకు రోడ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 8 కోట్లకుపైగా వ్యయం కానున్న ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేలా ప్రణాళికాబద్ధంగా రోడ్లను నిర్మిస్తున్నాం. ఇది కేవలం రవాణా ,గ్రామీణ అభివృద్ధికి ఊపిరితిత్తుల్లాంటి అంశం. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్ళలా చూస్తోంది. పేదలకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తున్నాం” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ఈఎస్ఈ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, డీఈ మహేష్‌బాబు, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్‌తో పాటు పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# టీఎంజెఎఫ్ మండల అధ్యక్షుడిగా సిరిపురం దశరథ నియామకం

- నూతన కమిటీకి సన్మానం ,పోస్టర్ ఆవిష్కరణ

గుండాల, తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం (టీఎంజెఎఫ్) గుండాల మండల శాఖకు నూతన కమిటీని గురువారం గుండాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విలేకరి సిరిపురం దశరథను మండల శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కమిటీ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి ఈ కార్యక్రమానికి టీఎంజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు సుక్క అశోక్, కడియం నాగయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి సుక్క నరసింహ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారంతా నూతన అధ్యక్షుడు సిరిపురం దశరథతోపాటు మండల కమిటీ సభ్యులతో కలిసి టీఎంజెఎఫ్ అధికారిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సభ్యులందరికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర నేతలు మాట్లాడుతూ - టీఎంజెఎఫ్ కేవలం ఒక జర్నలిస్టుల సంఘం మాత్రమే కాకుండా, మాదిగ విలేకరుల హక్కులను కాపాడేందుకు, వారి సమస్యలపై ప్రభుత్వ స్థాయిలో సమర్థవంతంగా పోరాటం చేయడంలో ముందుంటూ వస్తోందని తెలిపారు. గుండాల మండల నూతన కమిటీ కూడా ఈ దిశగా క్రియాశీలకంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సిరిపురం దశరథ మాట్లాడుతూ - “టీఎంజెఎఫ్ పరిరక్షించే విలువలకు అనుగుణంగా మండలంలో మాదిగ జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేస్తాను. మా కమిటీ సభ్యులందరితో కలిసి సంఘాన్ని బలోపేతం చేయడం దిశగా కృషి చేస్తాం” అని అన్నారు. ఈ నూతన కమిటీ ద్వారా టీఎంజెఎఫ్ కార్యకలాపాలు మండల స్థాయిలో మరింత చురుకుగా సాగుతాయని స్థానిక జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం మొత్తం మానవీయత, ఉద్యమ స్ఫూర్తితో నిండి, ఏకతాటిపై జర్నలిస్టులు ముందుకు సాగే సందేశాన్ని ఇచ్చింది.

# ఆస్ట్రేలియాలో భారతీయ యువకుడిపై దౌర్జన్యం

కంగారూలు కంగాళీ చేష్టకు దిగారు. ఆస్ట్రేలియాలో భారతీయ యువకుడు , విద్యార్థి చరణ్‌ప్రీత్ సింగ్‌పై జాత్యాహంకార దాడి జరిగింది. ఈ ఘటనలో 23 సంవత్సరాల సింగ్‌కు తీవ్రగాయాలయ్యి, ఆసుపత్రి పాలయ్యాడు. ఈ ఘటన దక్షిణ ఆస్ట్రేలియాలోని అడిలైడ్‌లో గతవారం కారు పార్కింగ్ జగడం దశలో జరిగింది. ఈ ఉదంతాన్ని ది ఆస్ట్రేలియా టుడే పత్రిక ఇప్పుడు వెలువరించింది. కింటోర్ అవెన్యూ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఈ భారతీయుడిపై దాడికి దిగారు. భారతీయుడివా? అంటూ పరమ బూతు పదజాలంతో తిట్టారు. శనివారం ఈ యువకుడు తన భార్యతో కలిసి కారులో నగరంలో లైట్ డిస్‌ప్లే చూసేందుకు వెళ్లినప్పుడు స్థానికులు దౌర్జన్యానికి దిగారు. కారు పార్కింగ్ వద్ద ఆగంతకులు ఆయనను బయటకు లాగి , తిట్లకు దిగారు. భారతీయులను కించపర్చే విధంగా మాట్లాడారు. తరువాత కర్రలతో కొట్టడంతో సింగ్ స్పృహ తప్పిపడ్డాడని పత్రిక తమ కథనంలో తెలిపింది. ఆ వ్యక్తి ఇప్పటికీ ఎమి అర్థం కాని స్థితిలో ఉన్నాడు. తన ఎడమ కంటి చుట్టూ గాయాలు అయ్యాయని, కణజాలం దెబ్బతిందని అతి కష్టం మీద ఆసుపత్రి బెడ్ మిది నుంచి చెప్పాడు. ఆయన దవడలు, ముఖం పూర్తిగా వాచి పొయ్యాయి. ఈ యువకుడి పరిస్థితి గురించి ఎస్‌బిఎస్ పంజాబీ కూడా వార్త వెలువరించింది.

ఘటనకు సంబంధించి 20 సంవత్సరాల ఓ యువకుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు పెట్టారు. ఇతర దుండగుల కోసం గాలిస్తున్నామని , సమాచారం అందించాలని స్థానికులను కోరారు. దుండగులను ఎదుర్కొనేందుకు తాను , ప్రతిఘటించేందుకు యత్నించానని సింగ్ చెప్పారు. అయితే వారు ఎక్కువ మంది ఉండటంతో తాను ఏమి చేయలేకపోయినట్లు తెలిపారు. ఆయన ఒంటరిగా అక్కడికి వెళ్లాడా లేక వేరెవరైనా ఉన్నారా? అనే విషయంపై స్పష్టత రాలేదు. విదేశాలలో ఉన్న మా వంటి వారికి ఇటువంటి చేదు అనుభవాలు ఎదురైనప్పుడు, భారత్‌ను బూతులు తిట్టినప్పుడు ఇంకా ఎందుకు ఇక్కడున్నామనిపిస్తుంది. వెళ్లిపోవాలనిపిస్తుంది. అయితే ఏమి చేయలేమని, గాయాలు మానుతాయి కానీ మచ్చలను మార్చలేమని నిర్వేదం వ్యక్తం చేశారు. ఇక్కడి కొందరి వైఖరిని వారి అహంకార ధోరణిని ఏమీ చేయలేమన్నారు. అయినా మనం శరీరంలో దేనిని అయినా మార్చుకోవచ్చు కానీ పుట్టకతో వచ్చిన రంగును మార్చివేసుకోలేం కదా. ఈ వర్ణంతో తిరగాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. మనుష్యుల రంగు బట్టి బతకాల్సి వస్తోందన్నాడు. గాయాలనుంచి కోలుకుంటున్నట్లు తెలిపారు. ఇక ఈ యువకుడిపై దాడి సంబంధిత వీడియోలను గ్లోబల్ మీడియా వెలువరించింది.





# బాధిత కుటుంబాలకు అరూరి రమేష్ పరామర్శ

స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:

జనసంబంధిత నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనంగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ వ్యవహరిస్తున్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను, గాయపడిన బాధితులను ఆయన స్వయంగా పరామర్శించి ఓదార్చారు.

జఫర్గడ్ మండలం కూనూర్ గ్రామానికి చెందిన ఇల్లందుల సారయ్య సోదరుడు నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి నివాసానికి వెళ్లిన అరూరి రమేష్, చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అదే గ్రామానికి చెందిన చిరబోయిన కవిత అత్త చిరబోయిన నర్సమ్మ ఇటీవల మృతిచెందగా, ఆమె కుటుంబాన్ని కలిసి ఓదార్చారు. యాదనాల సమ్మయ్య తల్లి యాదనాల లచ్చమ్మ మరణించడంతో ఆమె ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కూనూర్ గ్రామానికే చెందిన కోరుకొప్పుల నగేష్ తండ్రి సమ్మయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆయన ఇంటికి వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.

స్టేషన్ ఘనపూర్ కేంద్రానికి చెందిన చింత దేవదాసు గుండె సంబంధిత సమస్యలతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటి వద్దనూ మానవీయతతో స్పందించిన అరూరి రమేష్ వ్యవహారం, ప్రజలకు సానుభూతితో కూడిన ప్రజా నాయకత్వం ఎలా ఉండాలో మరోసారి రుజువు చేసింది.

# ఆకలి కాటుకు 10మంది మృతి



ఇజ్రాయిల్ విచక్షణారహితంగా జరుపుతున్న దాడులతో, నిత్యావసరాలపై విధించిన ఆంక్షలతో కుదేలైన గాజాలో గత 24గంటల్లో ఆకలిదప్పులతో అలమటిస్తూ 10మంది పాలస్తీనియన్లు మరణించారు. దీంతో కృత్రిమంగా కల్పించిన కరువు కాటకాల బారిన పడి మరణించినవారి సంఖ్య 111కి పెరిగింది. వీరిలో 80మంది వరకు అభం శుభం తెలియని చిన్నారులే వున్నారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. కాగా బుధవారం ఉదయం నుండి దాడుల్లో మృతి చెందిన వారి సంఖ్య 41కి పెరిగింది. కరువువాతన పడి మరణించేవారి సంఖ్య గాజావ్యాప్తంగా పెరుగుతోందని హెచ్చరిస్తూ 109 సహాయక సంస్థలు, మానవ హక్కుల గ్రూపులు తక్షణమే ఇజ్రాయిల్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ పిలుపిచ్చాయి. తక్షణమే మానవతా సాయంపై ఆంక్ష లన్నింటినీ ఉపసంహరించు కోవాలని కోరాయి. కాగా ఈ ప్రకటనను ఇజ్రాయిల్ తీవ్రంగా విమర్శించింది. ఈ సంస్థలన్నీ హమాస్‌కు ప్రచారం సాగిస్తు న్నాయని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. కాల్పుల విరమణ కోసం చర్చలు జరుగుతున్న కీలక సమయంలో వారు హమాస్ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలను కుంటున్నారని విమర్శించింది. హమాస్ వైఖరిని ప్రచారం చేయడం మానుకోవాలని స్పష్టం చేసింది. మరోవైపు ఇజ్రాయిల్ బలగాలు గాజాపై దాడులు కొనసాగిస్తున్నాయి. గాజాలో పరిస్థితులు దుర్భరంగా మారిన పరిస్థితుల్లో తక్షణమే ఇజ్రాయిల్‌పై చర్యలు తీసుకోవాలని యురోపియన్ యూనియన్ హెచ్చరించింది. ట్నరికా అధ్యక్షుడు ట్రంప్ దూత స్టీవ్ విట్కాఫ్ గాజాలో కాల్పుల విరమణ చర్చల కోసం యూరప్‌కు వెళుతున్నారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లో కొనసాగుతున్న వర్ష బీభత్సం..



హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు 77 మంది మృతి చెందగా, 34 మంది గల్లంతయ్యారు. వర్షాల కారణంగా రెండు జాతీయ రహదారులతో పాటు మొత్తం 345 రోడ్లను మూసివేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి శిథిలాలు రోడ్లపై పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మండి జిల్లాలో 232 రోడ్లను, కుల్లు జిల్లాలో 71 రహదారులను మూసివేసినట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ఈఓసీ) అధికారులు వెల్లడిరచారు. దీనితో పాటు 169 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు దెబ్బతిన్నాయని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు శిమ్లాలోని కసుంప్టి ప్రాంతంలో ఒక ప్రాథమిక పాఠశాల గోడ కూలిపోవడంతో ఆ పాఠశాల ప్రమాదకరంగా మారింది. దీంతో అక్కడి 65 మంది విద్యార్థులను సమీపంలోని కమ్యూనిటీ సెంటర్‌కు తరలించారు. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఈ వర్షాల కారణంగా రాష్ట్రంలో 42 ఆకస్మిక వరదలు సంభవించాయి, అలాగే 26 చోట్ల కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు తెలిపారు. దీని ఫలితంగా దాదాపు రూ.1,362 కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేస్తున్నారు. జూన్ 1 నుంచి ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 285.2 మిమీ కాగా, 14 శాతం అధికంగా 324.2 మిమీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడిరచారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు సన్నాహాలు ప్రారంభం

న్యూఢిల్లీ : జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించామని కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం ప్రకటించింది. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టొరల్ కాలేజీని ఏర్పాటు చేసే ప్రక్రియను మొదలు పెట్టామని తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో పాటు నామినేటెడ్ సభ్యులు కూడా ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం జరిగే పోలింగ్‌లో ఓటు వేస్తారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక నిర్వహణ కోసం రిటర్నింగ్ అధికారిని, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను ఖరారు చేసే పని కూడా జరుగుతోంది. 'సన్నాహకాలు పూర్తి చేసిన తర్వాత ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం షెడ్యూల్ ప్రకటిస్తాం. ఈ పని త్వరలోనే జరుగుతుంది' అని ఈసీ తెలిపింది. ఆరోగ్య కారణాలు చూపుతూ జగదీప్ ధన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన రాజీనామాను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లాంఛనంగా నోటిఫై చేసింది. ఉప రాష్ట్రపతి పదవిలో ఉన్న వారు మరణించినా, రాజీనామా చేసినా లేక వారిని తొలగించినా 'సాధ్యమైనంత త్వరగా' ఆ స్థానాన్ని భర్తీ చేయాల్సి ఉంటుందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 68లో క్లాజ్ 2 నిర్దేశిస్తోంది. ఎన్నికైన అభ్యర్థి ఐదు సంవత్సరాల పాటు ఉప రాష్ట్రపతి పదవిలో కొనసాగుతారు.




# జపాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జపాన్‌తో కీలక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నారు, దీనిలో ఆటో దిగుమతులపై టారిఫ్‌లు తగ్గించారు. టోక్యోకు ఇతర వస్తువులపై కొత్త భారీ లెవీల నుండి మినహాయింపు లభించినట్లయ్యిందని ఆ దేశ వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందంలో భాగంగా జపాన్ 100 బోయింగ్ విమానాలను కొనుగోలు చేయనుంది. అమెరికా సంస్థలతో రక్షణ ఖర్చులను సంవత్సరానికి 14 బిలియన్ డాలర్ల నుండి 17 బిలియన్లకు పెంచనుందని వైట్‌హౌజ్ వర్గాలు తెలిపాయి. తాజా ఒప్పందంలో ఇప్పటివరకు జపాన్ వాహనాలపై 27.5 శాతం ఉన్న టారిఫ్‌లు 15 శాతానికి తగ్గించబడ్డాయి. ఆగస్టు 1 నుండి ఇతర జపాన్ వస్తువులపై విధించబడే డ్యూటీలు కూడా 25 శాతం నుండి 15 శాతానికి పరిమితం కానున్నాయి. ''నేను జపాన్‌తో చరిత్రలో అతిపెద్ద వాణిజ్య ఒప్పందంపై సంతకం చేశాను,'' అని ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ప్రకటనతో మంగళవారం సాయంత్రం జపాన్ బెంచ్‌మార్క్ నిక్కీ స్టాక్ ఇండెక్స్‌ను దాదాపు 4 శాతం పెరిగింది.

# భర్త నాలుక కొరికి మింగేసిన భార్య

బీహార్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. దంపతుల మధ్య చిన్న గొడవ తీవ్ర పరిణామానికి దారితీసింది. భార్య ఆగ్రహంతో భర్త నాలుక కొరికి మింగేసింది. వివరాల్లోకి వెళితే.. రాష్ట్రంలోని గయా పరిధిలోని ఖిజ్రాసరాయ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే భార్యాభర్తల మధ్య ఎప్పటిలాగే చిన్న గొడవ తలెత్తింది. మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది.ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన భార్య.. భర్త నాలుకను కొరికి నమిలి మింగేసింది. దాంతో తీవ్ర రక్తస్రావమై భర్త ఆరోగ్య పరిస్థితి సీరియస్ కావడంతో స్థానికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. చాలా రక్తం పోయినందున ప్రాథమిక చికిత్స చేసి మగధ్ కళాశాలకు సిఫార్సు చేసినట్లు డాక్టర్ మీనారాణి తెలిపారు. అయితే, ఇంత జరిగినా ఆస్పత్రిలోనూ ఆ దంపతులు గొడవకు దిగారని గ్రామస్థులు చెబుతున్నారు. కాగా, ఈ ఘటనపై తమకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

# బీహార్ ఎస్ఐఆర్ తిప్పలు రసీదులు ఇవ్వకుండానే ప్రక్రియ

**పాట్నా :** బీహార్‌లో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఇప్పటికే అనేక విమర్శలకు దారి తీసింది. ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న సమయం, దాని తీరుపై పలు రాజకీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీనిపై ఇప్పటికే సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం విదితమే. అయితే ఈ ప్రక్రియ బీహార్ ప్రజలను కూడా ఆందోళనకు గురి చేసింది. మరీ ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలకు చెందివారైతే.. తాము రెండ్రోజుల పనిని కోల్పోయామనీ, ఫలితంగా ఆ రెండ్రోజులకు చెందిన వేతన చెల్లింపులను తాము కోల్పోవాల్సి వచ్చిందని వాపోయారు. కతిహార్‌కు చెందిన దినసరి కూలీ ఫూల్ కుమారి దేవీ(50) ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తాను అనుభవించిన బాధను వెళ్లగక్కింది. ''బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) నా ఆధార్ కార్డు, ఓటరు ఐడీ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో అడిగారు. నా దగ్గర ఫోటో లేకపోవటంతో నేను నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫోటో స్టూడియోకు వెళ్లాల్సి వచ్చింది. ఆ సమయంలో నా దగ్గర డబ్బులేకపోవటంతో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తెచ్చుకున్న బియ్యాన్ని అమ్మాల్సి వచ్చింది. దీంతో నేను తిండికి దూరమయ్యాను'' అని ఫూల్ కుమారి దేవీ వాపోయారు. ఈనెల 21న పాట్నాలోని భారత్ జోడో అభియాన్, జన్ జాగరణ్ శక్తి సంఘటన్, నేషనల్ అలయన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్, స్వరాజ్ అభియాన్, కోసి నవనిర్మాణ్ మంచ్ వంటి అనేక సంస్థలు నిర్వహించిన ప్రజా విచారణ (పబ్లిక్ హియరింగ్) ఆమె ఈ విషయాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో.. ఎస్ఐఆర్ ద్వారా ఫూల్ కుమారి తాను అనుభవించిన బాధను వెళ్లగక్కారు. ''నేను ఫోటోలు తీసుకు రావటం కోసం ఒక రోజు, నా భర్త, నా ఫారమ్‌లను నింపాల్సి రావటంతో ఇంకో రోజును.. నేను ఇలా రెండ్రోజుల పనిని, దాని ద్వారా వచ్చే రూ.1000 కూలిని కోల్పోయాను. ఇది మాకు చాలా ఇబ్బందికరంగా మారింది'' అని ఆమె వాపోయారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఎన్నికల సంఘం ఆమోదించే 11 పత్రాలలోని లేని ఆధార్, ఓటర్ ఐడీ వివరాలను ఈ ప్రక్రియలో తాను సమర్పించానని ఫూల్ కుమారి వెల్లడిరచటమే.




# కాసుల పంట కురిపిస్తున్న పీఎస్‌యూలు

**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూలు) నుంచి కేంద్రం భారీగా డివిడెండ్లు దండుకుంటోంది. గత ఐదు సంవత్సరాల కాలంలో డివిడెండ్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పొందిన ఆదాయం రెట్టింపైంది. ఇందులో ఎక్కువ మొత్తం ఐదు చమురు, గ్యాస్, బొగ్గు కంపెనీల నుంచి వచ్చినదే. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అస్సెట్ మేనేజ్‌మెంట్ (డీఐపీఏఎం) నుంచి కంపెనీల వారీగా తీసుకున్న వివరాల ప్రకారం 202021, 202425 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మూడు లక్షల కోట్ల రూపాయల డివిడెండ్లలో రూ.1.27 లక్షల కోట్లు లేదా 42.3 శాతం ఈ ఐదు ఇంధన సంబంధమైన పీఎయస్‌యూల నుంచి వచ్చినవే. కేంద్ర ప్రభుత్వానికి అత్యధికంగా డివిడెండ్లు అందించిన పీయస్‌యూలలో కోల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ), ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్), గెయిల్ ఇండియా ఉన్నాయి. 202425లో కేంద్రానికి కోల్ ఇండియా రూ.10,252 కోట్లు, ఓఎన్‌జీసీ రూ.10,002 కోట్లు, బీపీసీఎల్ రూ.3,562.47 కోట్లు డివిడెండ్లుగా చెల్లించాయి. ఇవి కాకుండా రిజర్వ్‌బ్యాంక్, జాతీయ బ్యాంకులు కూడా కేంద్రానికి డివిడెండ్లు అందించాయి. 202223 నుంచి ఐఓసీ, బీపీసీఎల్ కలిసి కేంద్రానికి అందించిన డివిడెండ్లు ఏకంగా 255 శాతం పెరిగాయి. ఈ కాలంలో చమురు ధరలు 65 శాతం తగ్గినప్పటికీ పెట్రోల్ ధరలను మాత్రం కేవలం రెండు శాతం మాత్రమే తగ్గించాయి. అంటే అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ వినియోగదారులకు ఒరిగింది మాత్రమే శూన్యమేనని అర్థమవుతోంది. చమురు కంపెనీలు పొందుతున్న ఆదాయంలో ఎక్కువ భాగం కేంద్రానికి డివిడెండ్లు చెల్లించడానికే పోతోంది. 2024లో కేంద్ర ప్రభుత్వం డివిడెండ్ల చెల్లింపులకు సంబంధించిన విధానంలో మార్పులు చేసింది. దీని ప్రకారం కేంద్ర పీయస్‌యూలు పన్ను చెల్లింపుల తర్వాత వచ్చిన లాభాలలో (పీఏటీ) కనీసం 30 శాతం లేదా నికర విలువలో నాలుగు శాతం%గా%ఏది ఎక్కువైతే దానిని డివిడెండ్లుగా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం సమకూరింది. పెట్టుబడుల ఉపసంహరణ, డివిడెండ్ల మధ్య సమతూకాన్ని పాటించడం కోసం ఈ మార్పు చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కోవిడ్ సమయంలో ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడుల ఉపసంహరణ విధానం ఇప్పటికీ అమలులోనే ఉన్నదని, అయితే ప్రారంభంలో ఆశించినట్లు అది పురోగతి సాధించడం లేదని అధికారులు చెప్పారు. అదే సమయంలో అనేక పీయస్‌యూలు లాభాలతో దూసుకుపోతున్నాయని, దీంతో వాటి నుంచి పొందే డివిడెండ్లను ప్రభుత్వం గరిష్ట స్థాయిలో పెంచిందని ఆయన వివరించారు.

# లేని దేశానికి ఎంబసీ!

ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ లో ఊరూ పేరూ లేని దేశానికి చెందిన నకిలీ రాయబార కార్యాలయం ఉంది అంటే.. నమ్ముతారా. . నిజం. భారీ హంగులు,..విలాసవంతమైన రెండు అంతస్థుల భవనం, భవనం ముందు. దౌత్య నంబర్ ప్లేట్లతో ఉన్న ఖరీదైన కార్లు, దౌత్య పాస్ పోర్ట్ లు, విదేశీ కరెన్సీ, బడా నాయకులతో మార్ఫింగ్ చేసిన ఫోటోలు.. అన్నీ నకిలీవే. ఈ నకిలీ రాయబార కార్యాలయం గుట్టును ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్ టిఎఫ్) అధికారులు రట్టుచేశారు. హర్ష వర్ధన్ జైన్ అనే వ్యక్తి ఏడేళ్లుగా ఈ రాయబార కార్యాలయాన్ని నడుపుతున్నాడు. అమెరికా నేవీ అధికారి స్థాపించిన చిన్నదేశం వెస్టార్క్టికా అన్న పేరుతో ప్రపంచంలో ఏ దేశం గుర్తించని దేశానికి చెందిన ఎంబెస్సీ అది. ఎలాంటి సార్వభౌమత్వం లేని ఆ దేశంలో పని ఇప్పిస్తానని ప్రజలను ఆకర్షిస్తూ, ఉద్యోగ రాకెట్ ను నడుపుతున్న హర్షవర్ధన్ జైన్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడు మనీలాండరింగ్ నెట్ వర్క్ కు పాల్పడుతున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. హర్షవర్ధన్ జైన్ తనను తాను వెస్టార్కిటికా బారన్ గా పరిచయం చేసుకుంటూ, దౌత్య నెంబర్ గల ఖరీదైన కార్లలో తిరుగుతూ గొప్పగా చలామణి అయిపోయాడు. ఉన్నత వర్గాలను ఆకట్టుకునేందుకు రాష్ట్రపతి, ప్రధాని, ఇతర ప్రముఖులతో తాను కలిసి తీసుకున్నట్లు ఫోజ్ కొడుతూ, మార్ఫింగ్ చేసిన ఫోటోలను కార్యాలయంలో ప్రదర్శించేవాడనే ఆరోపణలు ఉన్నాయి. నిజానికి అతడి పై గతంలో యూపీ పోలీసులవద్ద ఓ కేసు కూడా నమోదయింది. 2011లో చట్టవిరుద్ధంగా శాటిలైట్ ఫోన్ కలిగి ఉన్న కేసులో నిందితుడు. జూలై 22న నోయిడాలో ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ యూనిట్ ఘజియాబాద్ లోని నకిలీ రాయబార కార్యాలయం నడుపుతున్న హర్షవర్ధన్ జైన్ ను అరెస్ట్ చేసింది. పోలీసులు ప్రశ్నించినా.. అతడు తాను వెస్టార్కిటికా , ఇతర మైక్రోనేషన్ల నెట్ వర్క్ రాయబారిగానే గంభీరంగా ఫోజు కొట్టాడు. ఎస్ టిఎఫ్ అధికారులు గట్టిగా నిలదీసినప్పుడు గుట్టు రట్టయింది.




# దేశంలో నిజంగా పేదరికం తగ్గిందా..?

కేంద్రంలో మోడీ అధికారం చేపట్టి పదకొండేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, పేదరికం తగ్గిందని, జీడీపీ పెరిగిందని బీజేపీ నేతలు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. వాస్తవాలు మాత్రం మరోలా వున్నాయి. బీజేపీ చెబు తున్న అభివృద్ధి ఎలా ఉందో ప్రతి ఏడాది ఫోర్బ్స్ విడుదల చేస్తున్న నివేదిక చూస్తే తెలిసిపోతుంది. ఈ నివేదిక ప్రకారం మన దేశంలో 2014 లో 70 మంది బిలియనీర్లు ఉంటే, 2025 నాటికి మూడు రెట్లు పెరిగి 205 మంది అయ్యారు. వీరి సంపద 206 బిలియన్ డాలర్ల నుండి 941 బిలియన్ డాలర్లకు (రూ.15.60 లక్షల కోట్ల నుండి రూ.78 లక్షల కోట్లు) పెరిగింది. దేశ జీడీపీ రెండు రెట్లు పెరిగితే, వీరి సంపద నాలుగు రెట్లు పెరిగింది. మిలియనీర్లు 2.5 లక్షల మంది నుండి 7.96 లక్షలకు పెరిగారు. పన్నుల మినహాయింపు, బ్యాంకు రుణాల రద్దు తదితర రూపాల్లో దోచిపెట్టడం మూలంగా వీరి సంపద ఒకేసారి పెరిగిపోయింది. దేశ సంపద ఒక్కశాతం మంది దగ్గర 51 శాతం పోగుబడి మిగిలిన 99శాతం మంది దివాలా తీశారు. ఇదే బీజేపీ ప్రభుత్వం చెబుతున్న అభివృద్ధి. కార్పొరేట్ల అభివృద్ధి.ప్రజలది కాదు. నిన్నగాక మొన్న ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో పేదరికం 5.3 శాతానికి తగ్గింది. మరోవైపు సరైన తిండి లేక 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నారని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. పేదరికం తగ్గితే, తిండి లేనివారు ఎలా పెరిగారు? అత్యంత పేదరిక దేశాల్లో రోజుకు 2.15 డాలర్లు (రూ.179.30) లోపు ఆదాయం వచ్చిన వారు పేదలు. మనలాంటి దేశాల్లో రోజుకు 3.15 డాలర్లు (రూ.262) ఆదాయం లేనివారు పేదలు. ఇది ప్రపంచ బ్యాంకు లెక్క. భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు రూ.137, పట్టణాల్లో రూ.233 మాత్రమే సంపాదిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం చేసిన గృహ వినియోగదారుల సర్వే (హెచ్.సి.పి.ఎస్) తేల్చింది. అత్యంత పేద దేశాల్లో కన్నా మన దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారి సంపాదన తక్కువ. ఈ లెక్కన గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 61 శాతం మంది పేదలే. పట్టణాల్లో 3.15 డాలర్లు కన్నా తక్కువ సంపాదిస్తున్న వారందరూ పేదలే. కాబట్టి పేదరికం తగ్గిందని ప్రపంచ బ్యాంకు చెప్పిన లెక్క తప్పు. పేదరికం మూలంగా 52.6 శాతం మంది బాలలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం వంటి ఏదో ఒక రకమైన సమస్యతో బాధ పడుతున్నారని కుటుంబ ఆరోగ్య సర్వే చెప్పింది. 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారని ఇప్పుడు గణాంక శాఖ చెప్పింది. అందుకే కేంద్ర ప్రభుత్వం పౌర సరఫరాల ద్వారా 81.30 కోట్ల మందికి 2028 వరకు ఉచితంగా ఐదు కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. ఈ 11 ఏళ్లలో కార్మికుల వేతనాలు 0.1 నుండి 1.1 శాతం మధ్య పెరిగాయి. అది కూడా గ్రామీణ ప్రాంతాల్లోనే. నిత్యవసరాల ధరలు మాత్రం 63 శాతం, విద్య, వైద్యం, ఇతర ధరలు 180 శాతం పెరిగాయని వినియోగదారుల ధరల సూచిక చెప్పింది. ఈ పదకొండేళ్లలో కార్మికుల వేతనాలు పెరగలేదు. నిజవేతనాలు తగ్గాయి. ధరలు పెరిగాయి. మరి పేదరికం ఎలా తగ్గింది? ఈ వాస్తవాలను వదిలేసి నిటి ఆయోగ్ పేదరికం తగ్గిం దని చెప్పింది. దానినే ప్రపంచబ్యాంకు వల్లెవేసింది. పైవాస్తవాలను పరిగణించకుండా పేదరికం తగ్గిందని ప్రచారం చేయడం మోడీ ప్రభుత్వం ఆడుతున్న మరో పెద్ద అబద్ధం. 2014 నుంచి 2022 మధ్య కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు 22.03 కోట్ల మంది నిరుద్యోగులు (యు.పి.ఎస్.సి, ఐ.బి.పి.ఎస్ వంటి సంస్థలు ప్రకటించిన ఖాళీ పోస్టులకు) దరఖాస్తు చేశారు. వారిలో 7,22,311 (కేవలం 0.3 శాతం) మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఖాళీ పోస్టులే 9.64 లక్షలు. అంటే 11 సంవత్సరాలలో ఇచ్చిన ఉద్యోగాల కన్నా నింపకుండా మిగుల్చుకున్న ఉద్యోగాలే ఎక్కువ. పహల్గాం సమయంలో అవసరమైన సైనికులు మన దగ్గర లేరని, లక్ష పోస్టులు ఖాళీగా ఉన్నాయని మాజీ సైనిక అధికారులు ఆందోళన చెందిన విషయం మనకు తెలుసు. రైల్వేలో 3.5 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐఐటి, ఐఐఎం, ఐఐఐటి, ఎన్ఐటి వంటి ప్రసిద్ధ విద్యాసంస్థల్లో 56.18 శాతం బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల్లో 2014లో 17.3 లక్షల ఉద్యోగులు ఉంటే 2024 నాటికి 14.6 లక్షలకు కుదించబడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో లక్షల్లో పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా యువతను మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నది.

# నకిలీ విత్తులతో రైతులు చిత్తు

ప్రతిసారి నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్నారు. దేశానికి అన్నం పెట్టేటువంటి రైతులు దళారుల చేతిలో మోసపోతు గోసపడుతున్నారు. వానాకాలం ప్రారంభమైతే చాలు దుక్కులన్నీ చదును చేసుకుని, పంట లు వేసుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. ఇక వారికి కావాల్సింది నాణ్యమైనటువంటి విత్తనాలు. ఈ నాణ్యమైనటువంటి విత్తనాలకోసం వారు వారికి దగ్గరలో ఉన్నటువంటి ప్రైవేటు ఫర్టిలైజర్స్ షాపులపైన ఆధారపడుతుంటారు.అందులో కొంతమంది నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇస్తే, కొంతమంది డబ్బే ప్రధానంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తూ సంపాదిస్తున్నారు. ఇటీవల కాలంలో రకరకాల పేర్లతో, రకరకాల కంపెనీలతో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వర్షా లు ప్రారంభం కావడంతో నిషేధిత బిటి 3 (లూజ్) విత్తనాల విక్రయాలు గుట్టుచప్పడు కాకుండా కొనసాగుతున్నాయి. గ్రామాలకు సంబంధించిన కొంతమంది ఓ ముఠాగా ఏర్పడి చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుండి నకిలీ బీటి 3 విత్తనాలను దిగుమతి చేసి రైతులకు కిలో రూ. 3000 లకు రైతులకు విక్రయిస్తున్నారు. ఇవేకాక రైతులు పెట్టేటువంటి పత్తి, వరి, మొక్కజొన్న, ఇతర పంటలకు సంబంధించిన, కూరగాయల, పండ్ల పంటలకు సంబంధించిన నకిలీ విత్తనాలు మార్కెట్లలో చాలాచోట్ల పట్టుబడుతున్నాయి. నకిలీ విత్తనాలే కాకుండా నకిలీ మందులు కూడా అనేకంగా ఉన్నాయి. పంటపై పిచికారి చేసేందుకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసెట్ మందులు సైతం ముందస్తుగానే సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రతి వానకాలం సీజన్‌లో కొంత మంది ముఠా సభ్యులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిసినప్పటికీ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా ఎరువుల దుకాణాల తనిఖీలు చేస్తున్నామంటూ చేతులు దులుపుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నకిలీ బిటి 3 విత్తనాల అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవి మంచి విత్తనాలను తీసుకొచ్చినటువంటి రైతులు వారి పొలాల్లో నాటి కొద్దిరోజుల తర్వాత పూత ఖాతా రాకపోవడం వల్ల అవి నకిలీ అని గుర్తించి అధికారులకు సమాచారం ఇస్తున్నారు. పంట వేసిన తర్వాత దానికి కొంత పెట్టుబడి కూడా పెట్టడం జరుగుతుంది. మరి ఈ నకిలీ విత్తనాలను గుర్తించడానికి రైతులకు అనేక అవగాహన కార్యక్రమాలు పెట్టినప్పటికీ, చదువు లేనటువంటి వారు వాటిని గుర్తించలేకపోతున్నారు.ముందుగా వారు కొనే ప్రతి విత్తనానికి ఫర్టిలైజర్ షాపుల యజమానితో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తన అనుమతులు పొందిన మంచి కంపెనీల గుర్తింపు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనాలి. ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందినటువంటి లైసెన్స్ కలిగినటువంటి డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు తీసుకోవాలి. స్థానికంగా ఉన్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, ప్రభుత్వ వ్యవసాయ పనిముట్లు విత్తనాలు విక్రయించేటువంటి వారి వద్ద మాత్రమే విత్తనాలను తీసుకోవాలి. విత్తనాల బ్యాగును క్షుణ్ణంగా పరిశీలించి, దానిపైన ఉండే హాలో గ్రామ్ ఉందో లేదో సరిచూసుకోవాలి. ప్రతి బ్యాగ్‌కు బార్ కోడ్ ఉంటే దాన్ని స్కాన్ చేసినట్లయితే దాని పూర్తి వివరాలు మనకి కనిపిస్తాయి. విత్తన సంచి వెనక స్టిక్కర్ ఉందో లేదో చూసుకోవాలి. ప్రైవేటు కంపెనీల విత్తన సంచుల వెనుక భాగంలో పచ్చరంగు ట్యాగ్ అంటే రూట్ ఫుల్ లేబుల్ అని, లేదా నీలి ట్యాగ్ ఆధారంగా సర్టిఫైడ్ సీడ్ అని గుర్తించాలి. పత్తి, మిరప వంటి విత్తనాలకు పచ్చ ట్యాగ్ ఉండేలా చూసుకోవాలి. ప్రతి ట్యాగ్ పైన లైసెన్స్ లార్డ్ నెంబర్ క్యూఆర్ కోడ్ ఉంటేనే అది నమ్మకమైన విత్తనంగా గుర్తించాలి. మరొక ముఖ్య విషయం ఏమిటంటే ప్యాకింగ్ తేదీ, చెల్లుబాటు గల తేదీలను ముద్రించబడి ఉన్నాయా లేదా అనేది చూసుకోవాలి. అలా లేని వాటిని కొనొద్దు. ఇవే కాకుండా జీవసాంకేతికతను ఉపయోగించి జన్యు శాతం వంటి ప్రమాణాలు తప్పక మొలక శాతం 80 కంటే ఎక్కువ. జన్యు శాతం 98 కంటే ఎక్కువగా ఉండేలా చూడాలి. ఇలా చూసుకుని ఉన్నప్పుడే రైతులు నకిలి విత్తనాలు నుండి ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. లేకపోతే అధిక నష్టం వాటిల్లవచ్చు. అందుకే ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రైవేటు విత్తన విక్రయ కేంద్రాల పైన దాడులు జరిపి అవి మన్నికైనవా కావా అనేటువంటిది చూసుకోవాలి. వాటి తయారీ కేంద్రాలకు వెళ్లి విత్తనాలను పరీక్ష చేయాలి. పకడ్బందీ చర్యలు తీసుకుంటేనే నకిలీ విత్తనాలను అరికట్టవచ్చు. ఆ దిశగా ప్రభుత్వం, వ్యక్తులు పనిచేయాలి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## సానుకూల సంకేతాలతో మార్కెట్ దూకుడు
## 540 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్

అమెరికా, జపాన్ దేశాల మధ్య వాణిజ్య ఒప్పం దం వార్తలతో ఆసియా మార్కె ట్ల నుంచి అందిన సానుకూల సంకేతాల నడుమ బుధవారం మన ఈక్విటీ మార్కెట్ దూకుడు ప్రదర్శించింది. బ్యాంకింగ్, ఆయిల్ రంగాల షేర్లలో విలువ ఆధారిత కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 539.83 పాయింట్లు లాభపడి 82,726.64 వద్ద ముగిసింది. ఇం ట్రాడేలో సూచీ 599.62 పాయింట్ల లాభంతో 82,786.43ని తాకింది. నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో 25,219.90 వద్ద క్లోజయింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ఒక దశలో 52 వారాల గరిష్ఠ స్థాయిని తాకినా చివరికి 1 శాతం లాభంతో ముగిశాయి. లక్ష్మీ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 29న ప్రారంభమై 31న ముగుస్తుంది. షేరు ధర శ్రేణిని రూ.150 158గా కంపెనీ ప్రకటించింది.

ఎస్‌బీఐ క్యూఐపీ సూపర్ హిట్ : ముంబై: ఎస్‌బీఐ జారీ చేసిన క్యూఐపీ సూపర్ డూపర్ హిట్టయింది. ఇష్యూ ప్రారంభ మైన తొలి రోజే నాలుగింతలకుపైగా సబ్‌స్క్రైబ్ అయింది. ఈ క్యూఐపీ ద్వారా రూ.25,000 కోట్లు సమీకరించాలని ఎస్‌బీఐ భావించగా, ఇష్యూ ప్రారంభమైన కొద్ది సేపటికే రూ.1.12 లక్షల కోట్లకు బిడ్స్ అందాయి. ఇందులో మూడిరట రెండు వంతుల బిడ్స్ విదేశాల నుంచి వచ్చినట్టు ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివా సులు శెట్టి చెప్పారు. ఎస్‌బీఐ ఆర్థిక పునా దులపై మదుపరులకు ఉన్న నమ్మకానికి ఈ క్యూఐపీ సబ్‌స్క్రిప్షన్ ఒక ఉదాహరణ అన్నారు. ఎల్ఐసీతో సహా అనేక సంస్థలు ఈ ఇష్యూ కోసం బారులు తీరాయి.

## ఇన్ఫీ భళా



- అంచనాలను మించిన త్రైమాసిక ఫలితాలు
- క్యూ1 లాభం రూ.6,921 కోట్లు
- రెవెన్యూ వృద్ధి అంచనా 1-3 శాతానికి పెంపు

దేశంలో రెండో అతిపెద్ద ఐటీ సేవల కంపెనీ ఇన్ఫోసిస్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాల అంచనాల ను మించా యి. ఈ ఆర్థిక సంవత్సరం లో మొదటి త్రైమాసికానికి ఇన్ఫోసిస్ ఏకీకృత నికర లాభం రూ.6,921 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సం వత్సరంలో ఇదే కాలానికి ఆర్జించిన రూ.6,368 కోట్ల లాభంతో పోలిస్తే 8.7 శాతం వృద్ధి కనబరిచింది. ఈ క్యూ1లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 7.53్న పెరిగి రూ.42,279 కోట్లు గా నమోదైంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సేవల్లో బలమైన పనితీరుతో పాటు కొత్త డీల్స్ ఇందుకు దోహదప డ్డాయని కంపెనీ పేర్కొంది. కాగా, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికం తో పోలిస్తే నికర లాభం 1.5్న తగ్గగా.. ఆదాయం మాత్రం 3.3్న పెరిగింది.

మరిన్ని ముఖ్యాంశాలు..: ఈ ఆర్థిక సంవత్స రానికి కంపెనీ ఆదాయ వృద్ధి అంచనాను గతంలో ప్రకటించిన 03 శాతం నుంచి 13 శాతానికి మెరుగుపరిచింది. మార్జిన్ అంచనాను మాత్రం 2022 శాతంగా కొనసాగించింది. గత త్రైమాసికంలో 380 కోట్ల డాలర్ల విలువైన బడా డీల్స్‌ను దక్కించుకున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ జూన్ చివరి నాటికి మొత్తం యాక్టివ్ క్ల యింట్ల సంఖ్య మాత్రం 1,861కు తగ్గింది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో ఈ సంఖ్య 1,869గా ఉంది. క్యూ1లో కంపెనీ మొత్తం సిబ్బంది సంఖ్య కేవలం 210 పెరు గుదలతో 3,23,788కి చేరింది. ఉద్యోగుల వలసల రేటు 14.4 శాతానికి పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాంగణ నియా మకాల ద్వారా 20,000 మందిని ఉద్యో గంలో చేర్చుకోనున్నట్లు కంపెనీ ఇదివరకే ప్రకటించింది. విభాగాలవారీగా చూస్తే, ఈ క్యూ1లో కంపెనీ మొత్తం ఆదాయంలో 27.9 శాతం ఆర్థిక సేవల రంగం నుంచి సమకూరింది. తయారీ రంగం వాటా 16.1 శాతం, రిటైల్ రంగం వాటా 13.4 శాతంగా ఉంది. మార్కెట్ల వారీగా, మొత్తం ఆదాయంలో ఉత్తర అమెరికా వాటా 56.5 శాతానికి తగ్గింది. అయినప్పటికీ, కంపెనీకి అత్యధిక ఆదాయం ఈ మార్కెట్ నుంచే సమకూరుతోంది. యూరప్ మార్కెట్ వాటా 31.5 శాతానికి పెరిగింది . గడిచిన కొన్ని త్రైమాసికాలుగా కంపెనీ యూరప్ మార్కెట్లో బలమైన పనితీరు కనబరుస్తూ వస్తోందని ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ జయేశ్ సంఘ్రజ్కా అన్నారు. ఇది కొన్నేళ్లక్రితం యూరప్‌లో కంపెనీ పెట్టిన పెట్టుబడుల ప్రతిఫలమని ఆయన పేర్కొన్నారు. బీఎస్ఈలో బుధవారం ట్రే డిరగ్ ముగిసేసరికి, ఇన్ఫోసిస్ షేరు ధర 0.27 శాతం పెరిగి రూ.1,574.40 వద్ద స్థిరపడిరది.

## దక్షిణాఫ్రికా కం పెనీపై నాట్కో ఆసకి

**రూ.2,100 కోట్లు చెల్లించేందుకు రెడీ**

హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే నాట్కో ఫార్మా వ్యాపార విస్తరణ చేపట్టింది. ఇందులో భాగంగా దక్షిణా ఫ్రికాకు చెందిన ఫార్మా కంపెనీ యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ హోల్డింగ్స్ ఈక్విటీలో 36 శాతం మైనారిటీ వాటా కొనుగోలు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇందుకోసం యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ వాటాదారులకు ఒక్కో షేరుకు 4.27 డాలర్ల చొప్పున 22.6 కోట్ల డాలర్లు (సుమారు రూ.2,100 కోట్లు) చెల్లించేం దుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. వాటాదారులు ఇందుకు అంగీకరిస్తే యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ ఈక్విటీలో నాట్కో ఫార్మాకు 35.75 వాటా లభిస్తుంది. నాట్కో ఫార్మాకు ఇప్పటికే ఈ కంపెనీ ఈక్విటీలో 0.8 శాతం వాటా ఉంది. అన్ని అనుమతులు లబిస్తే నాలుగు నెలల్లో ఈ లావాదేవీ పూర్తవుతుందని భావిస్తున్నారు.

దక్షిణాఫ్రికా మార్కెట్‌లోకి ఎంట్రీ : ఫార్మా మార్కెట్ పరంగా చూస్తే ఆఫ్రికా ఖండంలో దక్షిణాఫ్రికా అతి పెద్ద మార్కెట్. ఈ మార్కెట్‌లో యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ కంపెనీకి మంచి పట్టుంది. యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ ఈక్విటీలో 36 శాతం కొనుగోలు చేయడం ద్వారా దక్షిణాఫ్రికాతో పాటు మిగతా ఆఫ్రికా దేశాల్లోనూ పట్టు పెంచుకునే అవకాశం ఉంటుందని నాట్కో ఫార్మా సీఈఓ, వైస్ చైర్మన్ రాజీవ్ నన్నపనేని చెప్పారు. నాట్కో ఫార్మా వంటి దిగ్గజంతో జట్టు కట్టడం తమకూ మేలు చేస్తుందని భావి స్తున్నట్టు యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ సీఈఓ ఆండ్రూ హాల్ తెలిపారు. దీని వల్ల మరింత చౌకగా తమ ఔషధాలు అం దించగలుగుతామన్నారు. పైగా నాట్కో కంపెనీ 36 శాతం వాటా కోసం ఆఫర్ చేస్తున్న ధర, మార్కెట్ ధర కంటే ఎక్కు వగా ఉన్నందున మైనారిటీ వాటాదారు లకూ మేలు జరుగుతుందన్నారు.

# వాట్సాప్‌లో కుప్పలు తెప్పలుగా మెసేజ్‌లు వస్తున్నాయా..?
# స్పెషల్ ఫీచర్ తెస్తున్న మెటా కంపెనీ..!




వాట్సాప్ యూజర్లకు మెటా కంపెనీ గు డ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది యూజర్ల కోసం ఎప్పటికప్పు డు సరికొత్త ఫీచర్స్‌ను పరిచయం చేస్తుంటుం ది. వాట్సాప్‌లో కుప్పలు తెప్పలు సందేశాలు వస్తుంటాయి. వాటన్నింటిని చదవడం ఇబ్బందికరంగా మారుతున్నది. ఈ క్రమం లోనే సరికొత్తగా వాట్సాప్‌కు 'క్విక్ రీక్యాప్' పేరుతో కొత్త ఏఐ ఎనేబుల్డ్ ఫీచర్‌ను జోడిర చబోతున్నది. దాంతో యూజర్లు చదవలేని మల్టిపుల్ మెస్సేజెస్ ముఖ్యాంశాలను తెలు సుకునే అవకాశం ఉంటుంది. అంటే ఒక్కో మెసేజ్‌ను చదవాల్సిన అవసరం లేకుండా అన్నింటిని కలిపి ముఖ్యాంశాలను అంది స్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ వాట్సాప్ ఆం డ్రాయిడ్ బీటా వెర్షన్ 2.25.21.12లో బీటా టెస్టర్లకు అందుబాటులో ఉందని వాట్సాప్ ట్రాకర్ వాబీఇన్ఫో తెలిపింది.

క్విక్ రీక్యాప్ ఫీచర్ అంటే..? : వాట్సాప్ చాలా కాలంగా వాట్సాప్‌కు దూరంగా ఉన్న.. మల్టి పుల్ చాట్స్‌లో వచ్చిన అన్‌రీడ్ మెస్సేజెస్‌ను చదవాల్సిన యూజర్లకు ఈ ఫీచర్ ప్రత్యేకం గా చాలా ఉపయోగకరంగా ఉండనున్నది. ఇది వాట్సాప్‌లో ఇప్పటికే ఉన్న 'మెస్సేజెస్ సమరీస్' ఫీచర్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం యూఎస్‌లో చాట్ సారంశాన్ని చూపించే ఫీచర్ అందుబాటులో ఉంది. కానీ, క్విక్ రీక్యాప్ ఫీచర్ దాని కంటే చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉంటుంది. వినియోగదారు లు ఒకేసారి ఐదు చాట్‌లను ఎంచుకొని ఏఐ ద్వారా ప్రతి చాట్ సంక్షిప్త సమాచారాన్ని పొందే అవకాశం ఉంటుంది. వాటి మెస్సేజ్ థ్రెడ్‌ల ద్వారా మళ్లీ మళ్లీ స్క్రోల్ చేయకుండా ఉంటుంది.

ఈ ఫీచర్‌ను ఎలా ఉపయోగించాలి..? : షేర్ చేసిన స్క్రీన్‌షాట్ ప్రకారం, యూజర్లు 'చాట్స్' ట్యాబ్‌లోకి వెళ్లి ఒక్కటి కాదు.. ఒకేసారి ఎన్నో చాట్స్‌ను సెలెక్ట్ చేయొచ్చు. ఎగువ కుడి వైపున పైభాగంలో ఉన్న త్రీ డాట్ మెనూను టాప్ రైట్‌లో టాప్ చేస్తే.. అక్కడ '%ాబఅషస Rవషaజూ%' అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని సెలెక్ట్ చేస్తే, మెటా రూపొందించిన %AI బఅతీవaస% మెసేజె స్‌ను విశ్లేషించి, ప్రతి చాట్‌కి చిన్న సమరీని చూపిస్తుంది. ఇలానే యూజర్లకు మెసేజ్ కంటెంట్ త్వరగా అర్థమయ్యేలా చేసి.. అవ సరమైన సమాచారం త్వరగా అందించడమే ఈ ఫీచర్ ఉద్దేశ్యం.

సెక్యూరిటీ.. : ఈ ఫీచర్ మెటా 'ప్రైవేట్ ప్రాసె సింగ్' టెక్నాలజీ ఆధారంగా పని చేస్తుంది. యూజర్ల ప్రైవసీ పూర్తిగా రక్షణ ఉంటుందని నివేదిక పేర్కొంది. ఎండ్‌టుఎండ్ ఎన్‌క్రిప్షన్, సెక్యూర్ ఎంక్లేవ్, ఐసోలేటెడ్ కంప్యూటేషన్ వంటి టెక్నాలజీలతో మెసేజెస్ పూర్తిగా సుర క్షితంగా ఉండేలా చూసుకుంటారు. అంటే మీ ఒరిజినల్ మెసేజ్ కానీ, %AI% రూపొం దించిన సమరీ కానీ ఏ పరిస్థితుల్లోనూ మెటా, వాట్సాప్ వాటిని చూడలేవు. ఇది యూజర్ల గోప్యత కోసం తీసుకున్న ప్రధాన జాగ్రత్తల్లో ఒకటి. కొత్త ఫీచర్ పూర్తిగా ఆప్షనల్ మాత్రమే డిఫాల్ట్‌గా ఉండదు. సెట్టింగ్స్‌లోకి వెళ్లి యూజర్లు మాన్యువల్‌గానే ఎనేబుల్ చేసుకో వాల్సి ఉంటుంది. దాంతో పాటు 'అడ్వాన్స్‌డ్ చాట్ ప్రైవసీ' సెట్టింగ్ వర్తించే చాట్‌లను ఈ ఫీచర్ ఆటోమేటిక్‌గా మినహాయిస్తుం ది. అంటే ప్రైవసీ ఎక్కువగా అవసరమైన చాట్స్‌పై ఈ ఫీచర్ పనిచేయదు. యూజర్ల కంట్రోల్, గోప్యత, సెక్యూరిటీ అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ ఫీచర్ రూపొందించి నట్లుగా తెలుస్తున్నది.

# మింత్రా ఫ్యాషన్స్ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు




రూ. 1,654 కోట్ల మేర వ్యాపార ఉల్లం ఘనలు జరిగాయని ఫ్యాషన్ ఈ కామర్స్ కంపెనీ మింత్రా పై దర్యాప్తు సంస్థ ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. వ్యాపార వ్యవహారాల్లో సదరు కంపెనీతో పాటు, అనుబంధ కంపెనీలు ఎఫ్‌డీఐ గీత దాటాయని.. భారతీయ ఫ్యాషన్ ఈకామర్స్ కంపెనీ మింత్రా వార్తల్లోకెక్కింది. మింత్రా దాని అనుబంధ కంపెనీలు, ఇంకా సంస్థ డై రెక్టర్లపై రూ.1,654.35 కోట్ల విలువైన ఆరో పణలు వచ్చాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను ఉల్లంఘించినందుకు ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టరేట్ మింత్రా పై కేసు నమోదు చేసింది. మింత్రా డిజైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని సంబంధిత సంస్థలు మల్టీబ్రాండ్ రిటైల్ ట్రేడిరగ్ లో నిమగ్నమై ఉన్నాయన్న ఈడీ, అయితే, సదరు సంస్థ భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానాన్ని ఉల్లంఘిం చి, 'హోల్‌సేల్ క్యాష్ అండ్ క్యారీ' మోడల్ కింద పనిచేస్తున్నట్లు ఈడీ చెప్పింది. దీంతో మింత్రా బెంగళూరు జోనల్ కార్యాలయం లో కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు సంస్థ ఈడీ ఒక ప్రకటనలో తెలిపింది. హోల్‌సేల్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నామనే నెపంతో మింత్రా రూ. 1,654.35 కోట్ల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులని పొందిందని ఈడీ చెబుతోంది. అయితే, స్టాక్ లో అధికభా గాన్ని ప్రత్యేకంగా వెక్టర్ ఈకామర్స్ ప్రైవేట్ లిమిటెడ్(అదే సంస్థకు చెందిన కంపెనీ) కు విక్రయించినట్లు పేర్కొంది. ఆ తర్వాత వస్తువులను రిటైల్ వినియోగదారులకు అమ్మినట్టు వెల్లడిరచింది. ఉద్దేశపూర్వకంగా మింత్రా ఇంకా, వెక్టర్ సంస్థలు బిజినెస్ టు కస్టమర్ లావాదేవీలను బిజినెస్ టు బిజినెస్ గా విభజించి, తరువాత వెక్టర్ ఇంకా, రిటైల్ వినియోగదారుల మధ్య బిజినెస్ టు కస్టమర్ మోడల్‌ను అమలు చేశారని ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలిపింది. ఇది విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనల ప్రకారం విదేశీబ్రాండ్ రిటైల్‌పై ఉన్న పరిమితులను ఉల్లంఘించడమేనని దర్యాప్తు ఏజెన్సీ చెప్పు కొచ్చింది. అంతేకాకుండా, ఏప్రిల్ 1, 2010 అక్టోబర్ 1, 2010నాటి విదేశీ ప్రత్యక్ష పెట్టు బడుల విధాన సవరణల ప్రకారం, హోల్‌సేల్ మోడల్ కింద పనిచేసే కంపెనీలు, తమ వస్తు వులను సంబంధిత గ్రూప్ కంపెనీలకు 25% వరకు మాత్రమే విక్రయించడానికి అనుమతి ఉంది. అయితే, మింత్రా తన అమ్మకాలలో 100 శాతం వెక్టర్ ఇకామర్స్‌కు చేసింది. తద్వారా ఈ పరిమితిని ఉల్లంఘించింద ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలిపింది. తద్వారా మింత్రా డిజైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ కంపెనీలు ఫెమా, 1999 లోని సెక్షన్ 6(3)ప కన్సాలిడేటెడ్ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పాలసీ నిబంధనలను ఉల్లంఘించారని చెప్పింది. దీంతో సదరు సంస్థలపై ఫెమాలోని సెక్షన్ 16(3) కింద తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటా మంది. అయితే, ఈ విషయంపై మింత్రా ఇంకా స్పందించలేదు. కాగా, ఈడీ తాజా చర్య భారత ఇకామర్స్ రంగంపై పెరుగుతు న్న నియంత్రణను తెలియజేస్తోంది.

# ఇండియా-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. ఎవరికి లాభం..?



భారత్‌యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మరొకొన్ని గంటల్లో పూర్తి కాబోతోంది. ప్రధాని మోదీ తన ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా గురువారం నాడు ఈ ఒప్పందంపై సంతకం చేయబో తున్నారు. ఇరు దేశాల మధ్య ఇది సమగ్రా ఆర్థిక, వాణిజ్య ఒప్పందంగా నిలవబోతోంది. 2030 నాటికి ఈ రెండు దేశాల మధ్య వాణి జ్యాన్ని 120 బిలియన్ డాలర్లకు పెంచాలని నిర్ణయించుకున్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల్లో పలు రంగాలు లాభపడబోతు న్నాయి. యూకేలో ప్రస్తుతం వెయ్యికి పైగా భారతీయ కంపెనీలు కార్యకలాపాలను సా గిస్తున్నాయి. వీటిల్లో లక్ష మందికి పైగా పని చేస్తున్నారు. భారతీయ పారిశ్రామిక వేత్తలు యూకేలో 1.73 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టారు. ఇక, భారత్‌లో యూకే పారిశ్రామికవేత్తలు 3.11 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టారు. భారత్‌లో యూకే ఆరో అతిపెద్ద విదేశీ పెట్టు బడిదారుగా నిలిచింది. కాగా, ఈ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ బ్రిటిష్‌పార్లమెంట్, భారత కేంద్ర మంత్రివర్గం నుంచి చట్టపరమైన అనుమతు లు పొందిన తర్వాత, ఒక సంవత్సరంలోపు అమల్లోకి వస్తుందని భావిస్తున్నారు.

భారత్ నుంచి యూకే పొందే రాయితీలు : ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. ఈ ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 75 శాతానికి దిగి వస్తాయి. రాబోయే పదేళ్లలో ఆ పన్నులు 40 శాతానికి తగ్గుతాయి. యూకే తయారీ కార్లకు భారత్‌లో ప్రస్తుతం వంద శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు పది శాతానికి తగ్గుతాయి.

సౌందర్య సాధనాలు, సాల్మన్, చాక్లెట్లు, బిస్కెట్లు, వైద్య పరికరాలతో సహా అనేక యూకే ఉత్పత్తులపై భారత్ పన్నులను తగ్గిం చబోతోంది.

యూకే నుంచి భారత్ పొందే రాయితీలు : భారత్ నుంచి యూకేకు ఎగుమతి అయ్యే దాదాపు 99 శాతం వస్తువులపై పూర్తి పన్ను మినహాయింపు ఉంటుంది. వస్త్రాలు, పాదర క్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై యూకే ప్రభుత్వం ప్ర స్తుతం 16 శాతం వరకు పన్ను విధిస్తోంది. ఇకపై ఈ ఉత్పత్తులకు యూకేలో పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది.

ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.




## పరిశ్రమలకు అండగా ఉంటాం : మంత్రి శ్రీధర్‌బాబు

**తెలంగాణ పురోగతిలో భాగస్వాములవుతున్న పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు. చట్టాలు, నిబంధనల పేరుతో పారిశ్రామికవేత్తలను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన తమకు లేదని, వారితోపాటు కార్మికులకు కూడా ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా కాపాడుకుంటామన్నారు. బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్‌టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీఎస్‌టీఎంఏ తదితర పారిశ్రామిక సంఘాలతో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సూచనలు, సలహాలు పాటిస్తామని, పారిశ్రామికాభివృద్ధికి రానున్న రోజుల్లో చేపట్టాల్సిన చర్యలపై ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొత్తగా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వివరాలను ఆయన వివరించడంతోపాటు పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.**



# 'డెకాయిట్' షూటింగ్‌లో ప్రమాదం

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న క్రేజీ యాక్షన్ థ్రిల్లర్ 'డెకాయిట్' షూటింగ్‌లో అపశృతి చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో జరుగుతున్న చిత్ర షూటింగ్‌లో అనుకోని ఘటన చోటుచేసుకోవడంతో ప్రధాన నటులు ఇద్దరు గాయపడ్డారు. అదృష్టవశాత్తూ వారిద్దరికీ స్వల్ప గాయాలే అయ్యాయని సమాచారం. ఈ సినిమాకి షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల జరిగిన యాక్షన్ సీక్వెన్స్‌లో ఓ స్టంట్ సన్నివేశం సమయంలో, అడివి శేష్, మృణాల్ అనుకోకుండా కింద పడిపోయారు. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలైనప్పటికీ, పెద్దగా గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సెట్‌లోనే ప్రాథమిక చికిత్స తీసుకుని, మిగిలిన షూటింగ్‌ను పూర్తి చేశారు. పనిపట్ల వారి డెడికేషన్ చూసి చిత్ర యూనిట్‌తో పాటు నెటిజన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న విడుదల చేయాలని టీమ్ భావిస్తోంది. యాక్షన్, థ్రిల్లింగ్ కథనంతో పాటు అద్భుత విజువల్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా పట్ల భారీ అంచనాలు ఉన్నాయి.అడివి శేష్ ఇటీవల వరుస విజయాలతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. 'గూఢచారి', 'ఎవరు', 'హిట్ 2' లాంటి చిత్రాలతో కమర్షియల్ విజయాలు అందుకున్నాడు. మరోవైపు మృణాల్ ఠాకూర్, 'సీతారామం' సినిమా ద్వారా తెలుగులో భారీ క్రేజ్ సంపాదించింది. త్వరలో ఆమె అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందే చిత్రంలోనూ నటించనుంది. 'డెకాయిట్' షూటింగ్‌లో ఈ చిన్నపాటి ప్రమాదం చిత్ర యూనిట్‌కి కాస్త గందరగోళాన్ని కలిగించినా, హీరో-హీరోయిన్లు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అభిమానులు కూడా సోషల్ మీడియా వేదికగా శేషు, మృణాల్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. కానీ వారు బాగానే ఉన్నారని అప్‌డేట్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన తర్వాత, 'డెకాయిట్'పై మరింత ఆసక్తి పెరిగింది. సినిమా విడుదల కోసం అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

# తనను రతన్ టాటాతో పోల్చుకున్న నిత్యమీనన్..?





ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, రిలేషన్‌షిప్స్, వ్యక్తిగత ప్రయాణానికి సంబంధించి భావోద్వేగ అంశాలను షేర్ చేసుకుంది నిత్యమీనన్. జీవితంలో ప్రేమ, సోల్‌మేట్ (భాగస్వామి) వంటి అంశాలను తాను మొదట్లో గాఢంగా నమ్మేదానినని.. జీవిత భాగస్వామిని కలిగి ఉండటం చాలా అవసరమని భావించేదాన్నని చెప్పింది. విజయ్‌సేతుపతి, నిత్యమీనన్ కాంబోలో వస్తోన్న చిత్రం సర్ మేడమ్. జులై 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది నిత్యమీనన్. ఈ ఇంటర్వ్యూలో ప్రేమ, రిలేషన్‌షిప్స్, వ్యక్తిగత ప్రయాణానికి సంబంధించి భావోద్వేగ అంశాలను షేర్ చేసుకుంది. జీవితంలో ప్రేమ, సోల్‌మేట్ (భాగస్వామి) వంటి అంశాలను తాను మొదట్లో గాఢంగా నమ్మేదానినని.. జీవిత భాగస్వామిని కలిగి ఉండటం చాలా అవసరమని భావించేదాన్నని చెప్పింది. అంతేకాదు సోల్‌మేట్‌ను వెతికే ప్రయత్నం కూడా చేసినట్టు పేర్కొంది. అయితే కాలం మారుతున్న కొద్దీ తన దృక్పథం మారిపోయిందని.. ఒంటరిగా ఉండటం పూర్తిగా సరైందేనన్న నిర్ణయానికి వచ్చినట్టు తెలిపింది. జీవితం వేరొకరిపై ఆధారపడవలసిన అవసరం లేదని ఇప్పుడు భావిస్తున్నానని.. ఒంటరిగా ఉండటం లోపం కాదు అంటూ స్పష్టం చేసింది నిత్యమీనన్. ఈ క్రమంలో నిత్యమీనన్ తనను తాను రతన్ టాటా (దివంగత పారిశ్రామిక వేత్త)తో పోల్చుకుంది. రతన్ టాటా కూడా ఎప్పుడూ పెళ్లి చేసుకోలేదు కదా.. పెళ్లి చేసుకోకపోవడం పెద్ద విషయం కాదు. కొన్నిసార్లు ఒంటరితనం వచ్చి పోవచ్చు.. కానీ ఇప్పుడు తనకు స్వేచ్ఛ, మనశ్శాంతి చాలా అర్థవంతమైనవంటూ చెప్పింది నిత్యమీనన్. కొన్ని వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అనుభవాలు తన ప్రస్తుత మనస్తత్వాన్ని ఏర్పరచాయన్న నిత్యమీనన్.. జీవితంలో ప్రతిదీ ఒక కారణంతోనే జరుగుతుందని తన అనుభవాలు నేర్పించాయని చెప్పుకొచ్చింది.

# రానాకు మళ్లీ నోటీసులు పంపిన ఈడీ..!



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) టాలీవుడ్‌తో పాటు పలు ఇండస్ట్రీలో ఉన్న సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న వారిలో రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులు ఉన్నారు. ఈడీ జారీ చేసిన సమన్ల ప్రకారం రానా దగ్గుబాటి జూలై 23న విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే ముందస్తు కార్యక్రమాలు, సినిమా షూటింగ్ కారణంగా బుధవారం విచారణకు రాలేనని ఈ విచారణకు సంబంధించి మరో తేదీ కావాలని సినీ నటుడు రానా దగ్గుబాటి కోరారు. అయితే దీనిపై తాజాగా ఈడీ రానాకు మరోసారి నోటీసులు పంపింది. ఆగస్టు 11న కచ్చితంగా విచారణకు రావాలంటూ తెలిపింది. మరోవైపు నటులు ప్రకాశ్‌రాజ్ ఈ నెల 30న, విజయ్‌దేవరకొండ ఆగస్టు 6న, మంచులక్ష్మి ఆగస్టు 13 తేదీల్లో తమ ఎదుట విచారణకు హాజరుకావాలంటూ ఈడీ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారణ జరుపుతోంది. ఈ యాప్‌ల ద్వారా కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ అనుమానిస్తోంది. దీంతో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేసులు నమోదు చేసింది.




# వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ నుంచి కొత్త పోస్టర్

తమిళ నటుడు సూర్య నేడు తన 50వ పడిలోకి అడుగుపెట్టాడు. ఈ సందర్భంగా అతడికి సినీ ప్రముఖులతో పాటు రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. బర్త్‌డే సందర్భంగా సూర్య నటిస్తున్న కరుప్పు సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది ఈ టీజర్. ఇదిలా వుంటే టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరితో సూర్య ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'సూర్య 46 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. నేడు సూర్య బర్త్‌డే కావడంతో అతడికి శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు కథానాయికగా నటిస్తున్నారు. అంతేకాకుండా, రవీనా టాండన్ మరియు రాధిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోంది.

# బాలీవుడ్‌లో కలెక్షన్ల సునామీ..! ఛావా రికార్డులు మటాష్






మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన బాలీవుడ్ రొమాంటిక్ డ్రామా చిత్రం సయ్యారా థియేటర్లలో కాసుల వర్షం కురిపిస్తోంది. గత వారం థియేటర్లలోకి వచ్చిన బాలీవుడ్ రొమాంటిక్ డ్రామా చిత్రం సయ్యారా విడుదలైన అన్ని చోట్లా సంచలనం సృష్టిస్తోంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన ఈ సినిమాతో బాలీవుడ్ అలనాటి నటుడు చుంకీపాండే తనయుడు, బాలీవుడ్ అగ్ర కథానాయిక అనన్యా పాండే సోదరుడు అహాన్ పాండే, హీరోగా అనీత్ పద్దా హీరోయిన్‌గా హిందీ తెరకు పరిచయం అయ్యారు. అయితే.. అంతా కొత్త వారితో తీసిన ఈ మూవీ విడుదలైన నాలుగు రోజుల్లోనే 100 కోట్ల క్లబ్‌లోకి దూసుకెళ్లడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మూవీలో హీరో, హీరోయిన్ల మధ్య కుదిరిన అద్భుతమైన కెమిస్ట్రీ, మనసును హత్తుకునే పాటలు, ఎమోషనల్ టచ్, సినిమా రిలీజ్ కు ముందే పాటలతో దేశవ్యాప్తంగా క్రియేట్ అయిన హైప్ అన్నీ కలిసి ఈ సినిమాను పీక్స్‌కి తీసుకెళ్లాయి. అంతేగాక సోషల్ మీడియాలో ప్రేక్షకుల నుంచి వస్తోన్న రెస్పాన్స్, వారి వీడియోలు వైరల్ అయి మరింతగా కలెక్షన్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమా విడుదలైన నాలుగో రోజు మాములుగా అయితే కలెక్షన్లు సగానిక పడిపోతుంటాయి.. కానీ ఈ సినిమా విషయంలో సీన్ రివర్స్ అయి సోమవారం ఒక్క రోజే రూ.24.25 కోట్లు నెట్ వసూలు చేసి మేకర్స్‌నే ఖంగు తినేలా చేసింది. అంతేకాదు ఈ కలెక్షన్లు.. సినిమా రిలీజ్ రోజు శుక్రవారం వచ్చిన ఓపెనింగ్స్ కంటే ఎక్కువగా ఉండటం విశేషం. పైపెచ్చు ఇటీవల వచ్చిన హౌస్‌ఫుల్ 5, రైడ్ 2, సితారే జమీన్ పర్, చావా వంటి బ్లాక్‌బస్టర్ల సోమవారం రికార్డులనూ దాటేసింది. దాంతో 2025లో ఇప్పటి వరకు అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ సినిమాగా 'సయ్యారా' రికార్డు సృష్టించింది. ఇంకా లాంగ్ రన్ ఉండడంతో మున్ముందు ఈ చిత్రం ఇంకా మరిన్ని రికార్డులు నమోదు చేసే అవకాశముందని బాలీవుడ్ అంచనా వేస్తోంది. ముఖ్యంగా కొత్త నటీనటులతో ఇంత భారీ రికార్డు క్రియేట్ చేయడం హిస్టరీలో నిలిచిపోయే విషయం.

# జాన్వీ కపూర్ తండ్రి.. నయా లుక్..!

అతిలోక సుందరి శ్రీదేవి భర్త బోనీ కపూర్ కొత్త లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాడు. బాలీవుడ్ అగ్ర నిర్మాత, అతిలోక సుందరి శ్రీదేవి భర్త బోనీ కపూర్ కొత్త లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాడు. దశాబ్దాలుగా అధిక బరువు, లావుగా కనిపించడం వంటి సమస్యలతో ఇబ్బంది పడిన ఆయన ఇప్పుడు ఏకంగా 25 కిలోల బరువు తగ్గి స్లిమ్ లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే.. ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ వెనుక రహస్యం ఖరీదైన జిమ్, వర్కౌట్స్ కాదు..సాధారణ ఆహారపు అలవాట్లతో కేవలం సింపుల్ డైట్ ప్లాన్, క్రమశిక్షణతో ఆయన ఇది సాధించారు. ఇప్పుడు ఇందుకు సంబంధించిన న్యూస్‌తో పాటు డైట్ ప్లాన్ కూడా సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. బరువు తగ్గాలంటే జిమ్ అవసరం అని చాలా మంది అనుకుంటారు. కానీ నేను కేవలం ఆహార నియమాలు పాటించడం ద్వారా ఇది సాధించానని బోనీ తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. నిజాయితీ, అంకితభావం, క్రమశిక్షణ ఉంటే ఎవరైనా ఈ మార్పు సాధించగలరని అన్నారు. అల్పాహారంగా పండ్లు, తాజా పండ్ల రసాలు, జవర్ రోటీ తీసుకునే వాడినని, మధ్యాహ్నం భోజనంలో సలాడ్లు, తేలికపాటి సూపులు, రాత్రి సమయంలో కార్బోహైడ్రేట్లు తగ్గించి, కేవలం లైట్ డైట్ తీసుకునే వాడినిని తెలిపారు. అంతేగాక అదనంగా, అనవసరమైన విందులు, హైకేలరీ ఫుడ్ పూర్తిగా మానేశాను అని బోనీ తెలిపారు. ప్రస్తుతం బోనీ కపూర్ స్లిమ్ లుక్‌లో క్యాజువల్, సెమీ ఫార్మల్స్ ధరించిన ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి.





# ఇంట్లో వాళ్లు వేధిస్తున్నారు..!

మీ టూ అంటూ ఏడేళ్ల క్రితం బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన హీరోయిన్ తనుశ్రీ దత్తా, మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఏడుస్తూ పోస్ట్ చేసిన వీడియో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అందులో తనను ఇంట్లో వాళ్లే వేధిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ''నా ఇంట్లోనే నేను వేధింపులకు గురవుతున్నాను. ఈ విషయంపై పోలీసులను సంప్రదించా. స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయమన్నారు. కానీ నా ఆరోగ్యం సహకరించట్లేదు. రేపో, ఎల్లుండో కుదుటపడ్డాక వెళ్తా. ఇంట్లో పని మనుషులు నా మాట వినరు. ఇంట్లోని వస్తువులను దొంగలిస్తుంటారు కూడా. నా పనులన్నీ నేనే చేసుకోవాల్సి వస్తోంది. నేను ఈ వేధింపులను తట్టుకోలేకున్నా.. ఇది 2018 మీ టూ సమయం నుంచి జరుగుతున్నాయి. వీటి వల్ల నా ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. పరిస్థితి చేయిదాటక ముందే ఎవరో ఒకరు నన్ను రక్షించండి'' అని పేర్కొన్నారు. కాగా, 2018లో మీ టూ ఉద్యమం సమయంలో నటుడు నానా పటేకర్ తనతో అసభ్యంగా ప్రవర్తించారని, అలాగే దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి తనను ఓ సందర్భంలో వేధించారంటూ తనుశ్రీ దత్తా ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. బాలకృష్ణ కథానాయకుడిగా తెరకెక్కిన 'వీరభద్ర' సినిమాలో తనుశ్రీ దత్తా నటించారు.

# కొల్లగొట్టినాదిరో.. మోత మోగిపోవాల్సిందే..!



అనసూయ భరద్వాజ్ చెప్పింది వందకు వంద శాతం నిజమే. లిరికల్ వీడియోగా కొల్లగొట్టినదిరో పాటను చూసినప్పుడు అంతగా జనాలకు ఎక్కలేదు. కానీ సినిమా విడుదలైన తర్వాత ఆ పాటకు మంచి క్రేజ్ వచ్చింది. 'అదృష్టవశాత్తు పవన్‌కల్యాణ్‌తో గారితో నేనొక బ్యూటిఫుల్ సాంగ్ చేశాను. టెలివిజన్, ఎంటర్‌టైన్‌మెంట్స్ షోస్‌లో ఆ పాట మోతమోగిపోయేంత బ్యూటిఫుల్‌గా ఉంటుంది' అని హరిహర వీరమల్లు చిత్రంలో ఆమె చేసిన 'కొల్లగొట్టినాదిరో' పాట గురించి ఈటీవీ షోలో చెప్పారు యాంకర్, నటి అనసూయ భరద్వాజ్. ఆమె చెప్పింది వందకు వంద శాతం నిజమే. లిరికల్ వీడియోగా ఆ పాటను చూసినప్పుడు అంతగా జనాలకు ఎక్కలేదు. కానీ సినిమా విడుదలైన తర్వాత ఆ పాటకు మంచి క్రేజ్ వచ్చింది. పవన్‌కల్యాణ్‌కు కూడా మంచి డాన్స్ నంబర్ అని చెప్పొచ్చు. పవన్ క్రేజ్‌కు అనసూయ, పూజితా పొన్నాడ గ్లామర్ యాడ్ కావడంతో పాటకు మరింత గ్లామర్ వచ్చింది. సాంగ్ లిరిక్స్‌తోపాటు కొరియోగ్రఫీ కూడా బాగా కుదిరింది. థియేటర్‌లో ఆ పాటకు ప్రేక్షకాదరణ బావుంది. దీన్ని బట్టి చూస్తే అనసూయ చెప్పిన మాట నిజమే అనిపిస్తుంది. ఈ పాట టీవీల్లో, ఎంటర్‌టైన్‌మెంట్ షోల్లో మారుమోగిపోవడం ఖాయం అనిపిస్తుంది. పవన్‌కల్యాణ్ హీరోగా నటించిన చిత్రమిది. 70 శాతం చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహించగా, మిగతా పార్టును చిత్ర నిర్మాత ఎ.ఎం. రత్నం కుమారుడు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేశారు. నిధీ అగర్వాల్ పంచమి పాత్రలో మెరిసింది. గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చిందీ సినిమా.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

## వచ్చే ఒలింపిక్స్‌లో ఈ క్రీడాకారులపై నిషేధం..

# సంచలన నిర్ణయం..

వచ్చే సమ్మర్ ఒలింపిక్స్ ఈసారి అగ్రరాజ్యం అమెరికాలోని లాస్ ఏంజిలిస్‌లో 2028లో జరగనున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ కొత్త రూల్స్ ప్రకటించింది. మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్ మహిళలు పాల్గొనడంపై ఆంక్షలు విధించింది. ఈ నిర్ణయం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను అనుసరించి వచ్చింది. ఈ కొత్త విధానం గురించి సోమవారం అమెరికా ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. దీంతోపాటు జాతీయ క్రీడా సంఘాలకు కూడా ఒక లేఖ ద్వారా తెలియజేశారు.



ట్రంప్ ఆర్డర్, అమెరికా ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ విధానం : ఫిబ్రవరిలో ట్రంప్ సంతకం చేసిన మహిళల క్రీడల్లో పురుషులను దూరంగా ఉంచడం అనే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్, ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లు మహిళల క్రీడల్లో పాల్గొనడానికి అనుమతించే సంస్థలకు నిధులను రద్దు చేస్తామని హెచ్చరిస్తుంది. ఈ ఆర్డర్‌ను అనుసరించి, అమెరికా ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ తన విధానాన్ని సవరించింది. ఈ మార్పు అమెరికా ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ అథ్లెట్ సేఫ్టీ పాలసీ కింద వివరంగా పేర్కొనబడిరది. అమెరికా ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ సీఈఓ సారా హిర్‌ష్‌ల్యాండ్, అధ్యక్షుడు జీన్ సైక్స్ జాతీయ క్రీడా సంఘాలకు రాసిన లేఖలో ఫెడరల్ నిబంధనలను పాటించే బాధ్యత మాకు ఉందని పేర్కొన్నారు. మహిళల కోసం న్యాయమైన, సురక్షితమైన పోటీ వాతావరణాన్ని నిర్ధారించడం ఈ విధానం లక్ష్యమని వెల్లడిరచారు.

మహిళల పోటీల్లో : అమెరికా స్విమ్మింగ్ తమకు అమెరికా ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ మార్పుల గురించి తెలిసిందని, దానికి అనుగుణంగా ఏం చేయాలో చర్చిస్తున్నట్లు తెలిపింది. అమెరికా ఫెన్సింగ్ ఆగస్టు 1 నుంచి కొత్త విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానం ప్రకారం, మహిళల పోటీల్లో స్త్రీ లింగం కలిగిన అథ్లెట్లు మాత్రమే పాల్గొనవచ్చు. అయితే పురుషుల పోటీల్లో మాత్రం ట్రాన్స్‌జెండర్ మహిళలు, ట్రాన్స్‌జెండర్ పురుషులు, నాన్‌బైనరీ, ఇంటర్‌సెక్స్, సిస్‌జెండర్ పురుష అథ్లెట్లకు అవకాశం ఉంటుంది.

వివాదం, విమర్శలు : ఈ నిర్ణయంపై నేషనల్ విమెన్స్ లా సెంటర్ తీవ్ర విమర్శలు చేసింది. ఈ సంస్థ అధ్యక్షురాలు ఫాతిమా గాస్ గ్రేవ్స్ రాజకీయ ఒత్తిళ్లకు లొంగడం ద్వారా తమ అథ్లెట్ల అవసరాలను త్యాగం చేస్తోందన్నారు. ఈ నిబంధనలు చిన్న సంఖ్యలో ఉన్న ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని వివక్షతను ప్రోత్సహిస్తాయని విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాలో 24 కంటే ఎక్కువ రాష్ట్రాలు ట్రాన్స్‌జెండర్ మహిళలు, బాలికలను కొన్ని క్రీడల్లో పాల్గొనకుండా నిషేధించే చట్టాలను ఆమోదించాయి.

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వైఖరి : అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కొత్త అధ్యక్షురాలు కిర్స్టీ కోవెంట్రీ మహిళల విభాగాన్ని రక్షించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ప్రస్తుతం వివిధ క్రీడా సమాఖ్యలకు తమ సొంత నిబంధనలను నిర్ణయించే స్వేచ్ఛను కూడా ఇస్తోంది. స్విమ్మింగ్, సైక్లింగ్, ట్రాక్ అండ్ ఫీల్డ్ వంటి క్రీడలు ఇప్పటికే ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లపై కఠిన నిబంధనలను అమలు చేశాయి. ఫుట్‌బాల్ సమాఖ్య కూడా మహిళల అర్హత నిబంధనలను సమీక్షిస్తోంది. టెస్టోస్టెరాన్ స్థాయిలపై పరిమితులు విధించే అవకాశం ఉంది.

భవిష్యత్తు ప్రభావం : 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో ఈ విషయంపై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ తన విధానాలను పూర్తిగా మార్చాలని కోరుకుంటోంది. ఈ కొత్త నిబంధనలు స్థానిక క్రీడా క్లబ్‌ల నుంచి జాతీయ స్థాయి వరకు ప్రభావం చూపించే అవకాశం ఉంది. ట్రాన్స్‌జెండర్ అథ్లెట్ల హక్కులు, క్రీడల్లో న్యాయం గురించి చర్చ ఇంకా కొనసాగుతోంది. ఈ నిర్ణయం క్రీడా ప్రపంచంలో మరిన్ని మార్పులకు దారితీసే అవకాశం ఉంది.



## భళా..దివ్య

- **చెస్ ప్రపంచ కప్‌లో ఫైనల్‌కు**
- **ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళగా రికార్డు**
- **క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత**
- **హంపి సెమీస్ ఫలితం టైబ్రేకర్‌కు**

భారత చిచ్చర పిడుగు దివ్యా దేశ్‌ముఖ్ చరిత్ర సృష్టించింది. మహిళల చెస్ వరల్డ్ కప్‌లో 19 ఏళ్ల దివ్య ఫైనల్లో అడుగుపెట్టింది. తద్వారా ఈ మెగా టోర్నమెంట్ టైటిల్ ఫైట్‌కు చేరిన తొలి భారత క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. చైనా జీఎం, ప్రపంచ మాజీ చాంపియన్ టోన్ జోంగ్‌యితో బుధవారం జరిగిన సెమీఫైనల్ రెండో గేమ్‌లో తెల్లపావులతో ఆడిన దివ్య విజయం సాధించింది. దాంతో 1.50.5 పాయింట్ల తేడాతో ఆమె టైటిల్ ఫైట్‌లో ప్రవేశించింది. సెమీస్ తొలి గేమ్‌ను దివ్య డ్రా చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ కప్ ఫైనల్ ప్రవేశం దరిమిలా.. 2026లో జరిగే క్యాండిడేట్స్ టోర్నీకి దివ్య క్వాలిఫై అయ్యింది. ప్రస్తుత ప్రపంచ చాంపియన్ రఖు జినెర్‌తో తలపడే చాలెంజర్‌ను క్యాండిడేట్స్ టోర్నమెంట్ ద్వారా నిర్ధారిస్తారు. అంతేకాదు.. సెమీఫైనల్ గెలుపుతో దివ్య తొలి గ్రాండ్‌మాస్టర్ (జీఎం) నార్మ్‌నూ సొంతం చేసుకుంది. మరో భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి సెమీఫైనల్ ఫలితం టైబ్రేకర్‌లో తేలనుంది. చైనా గ్రాండ్ మాస్టర్ లి టింగ్జితో సెమీఫైనల్ రెండో గేమ్‌ను హంపి డ్రా చేసుకుంది. హంపిటింగ్జి మొదటి గేమ్‌లో కూడా ఫలితం తేలని విషయం తెలిసిందే. ఫలితంగా రెండు క్లాసికల్ గేమ్‌ల అనంతరం హంపి, టింగ్జి చెరో పాయింట్‌తో సమంగా నిలిచారు. దాంతో గురువారం జరిగే టైబ్రేకర్‌లో హంపిలి టింగ్జి అమీతుమీ తేల్చుకోనున్నారు.

## రిషబ్ పంత్‌కు గాయం..

**ఆరు వారాలు రెస్ట్.. సిరీస్ నుంచి ఔట్**

ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగవ టెస్టుల్లో రిషబ్ పంత్ గాయపడ్డ విషయం తెలిసిందే. స్కానింగ్ రిపోర్టును రిలీజ్ చేశారు. పాదానికి ఫ్రాక్చర్ అయినట్లు తెలుస్తోంది. అతనికి ఆరు వారాల పాటు రెస్ట్ ఇవ్వనున్నారు. దీంతో అతను ఇంగ్లండ్ సిరీస్ నుంచి ఔటయ్యాడు. వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ కోసం ప్రయత్నం చేయగా, ఆ బంతి పంత్ పాదానికి తగిలింది. ఆ గాయానికి చెందిన స్కానింగ్ రిపోర్టును రిలీజ్ చేశారు. కాలు పాదానికి ఫ్రాక్చర్ అయినట్లు తెలుస్తోంది. పెయిన్ కిల్లర్లు తీసుకుని పంత్ బ్యాటింగ్ చేయగలడా లేదా అన్న కోణంలో బీసీసీఐ మెడికల్ బృందం అన్వేషిస్తున్నది. ఆరు వారాల పాటు అతనికి రెస్ట్ ఇచ్చే ఛాన్సు ఉంది. మరొకరి సపోర్టుతో పంత్ బ్యాటింగ్ చేస్తున్నాడని, అతను బ్యాటింగ్‌కు వచ్చేది అనుమానంగానే తోస్తోందని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నాయి. ఇంగ్లండ్ టూరు నుంచి అతన్ని తప్పించినట్లు తాజా సమాచారం ద్వారా తెలుస్తోంది. గాయం తీవ్రంగా ఉండడం వల్ల అతన్ని ఇంగ్లండ్ టూరు నుంచి పూర్తిగా తప్పించే అవకాశాలు ఉన్నాయి. లండన్‌లోని ఓవల్‌లో జూలై 31 నుంచి అయిదో టెస్టు జరడాల్సి ఉంది. మాంచెస్టర్ టెస్టు తొలి రోజు 68వ ఓవర్‌లో గాయం కాగానే పంత్ తన కాలు కింద పెట్టేందుకు తీవ్ర ఇబ్బందిపడ్డారు. టీమ్ ఫిజియో హుటాహుటిన్ గ్రౌండ్‌కు వెళ్లాడు. బంతి బలంగా తగలడంతో.. కుడి కాలు చివరి వేలి వద్ద రక్తం వచ్చింది. క్షణాల్లో ఆ ప్రదేశం వాచింది. కాలు కింద పెట్టేందుకు 27 ఏళ్ల బ్యాటర్ కష్టపడ్డాడు. గోల్ఫ్ స్టయిల్ బగ్గీలో గాయపడ్డ పంత్‌ను తరలించారు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5 మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటి వరకు ఏడు ఇన్నింగ్స్‌లో 462 రన్స్ చేశాడు. ప్రస్తుత టూర్‌లో అత్యధిక స్కోరు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ సిరీస్‌లో శుభమన్ గిల్ 619 రన్స్ చేసి టాప్‌లో ఉన్నాడు.

## లోక్‌సభలో జాతీయ క్రీడా పాలన బిల్లు..

- **విస్తృత అధికారాలతో ఎన్‌ఎసబీ**
- **వివాదాల పరిష్కారానికి జాతీయ స్పోర్ట్స్ ట్రైబ్యునల్**
- **లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్రం**



దేశ క్రీడా రంగాన్ని సమూలంగా మార్చే దిశగా కీలక ముందడుగు పడిరది. ‘జాతీయ క్రీడా పాలన బిల్లు’ను కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవ్య బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ మేరకు దేశ క్రీడా రంగంలో మరింత జవాబుదారీతనం ఉండేలా నేషనల్ స్పోర్ట్స్ బోర్డు (ఎన్‌ఎసబీ) ఏర్పాటు కానుంది. జాతీయ క్రీడా పాలన బిల్లు చట్టంగా మారాక..అన్ని జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్‌ఎసఎఫ)లు ఎన్‌ఎస్‌బీ నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుంది.

నేషనల్ స్పోర్ట్స్ ట్రైబ్యునల్.. : నేషనల్ స్పోర్ట్స్ ట్రైబ్యునల్ (ఎన్‌ఎసటీ) ఏర్పాటుకు కూడా ప్రతిపాదన చేశారు. ఈ ట్రైబ్యునల్‌కు సివిల్ కోర్టు అధికారాలుంటాయి. సమాఖ్యల ఎన్నికలు, అథ్లెట్ల ఎంపికల్లో వివాదాలను ఈ బోర్డు పరిష్కరిస్తుంది. ట్రైబ్యునల్ నిర్ణయాలను సుప్రీంకోర్టులోనే సవాలు చేయాల్సి ఉంటుంది.

70 ఏళ్లు దాటినా కొనసాగొచ్చు.. : క్రీడా సమాఖ్యల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వయస్సు పరిమితిలో సడలింపులకు కొత్త బిల్లు వీలు కల్పించింది. ఎన్నికల్లో పోటీ చేసే సమయానికి వయసు 70 దాటకూడదు. అయితే, ఆయా సమాఖ్యల అంతర్జాతీయ కమిటీల నిబంధనలు అనుమతిస్తే 70 నుంచి 75 సంవత్సరాలు కలిగిన వ్యక్తులు పదవిలో కొనసాగొచ్చు.

ఆర్టీఐ పరిధిలోకి బీసీసీఐ.. : భారత క్రికెట్ బోర్డు (బీసీసీఐ)తోపాటు గుర్తింపు పొందిన అన్ని క్రీడా సమాఖ్యలు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) పరిధిలోకి రానున్నాయి. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకోనందున తమకు ఆర్టీఐ వర్తించదని బీసీసీఐ ఎంతో కాలంగా వాదిస్తూ వస్తోంది. 2028 లాస్‌ఎంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఒలింపిక్ ఉద్యమంలోకి బీసీసీఐ వచ్చినట్టేనని, అందువల్ల కొత్త బిల్లు నిబంధనలను పాటించాల్సిందేనని క్రీడా శాఖ స్పష్టంజేసింది. నేషనల్ స్పోర్ట్స్ ఎలక్షన్ ప్యానెల్ ఏర్పాటుకూ బిల్లులో ప్రతిపాదించారు. జాతీయ లేదా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మాజీ సభ్యులు, లేదా రాష్ట్రాల మాజీ చీఫ్ ఎలక్టోరల్ అధికారులు, మాజీ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లను ప్యానెల్‌లో నియమిస్తారు.

నాడా చట్టానికి సవరణ.. : జాతీయ డోపింగ్ నిరోధక (నాడా) చట్టం సవరణ బిల్లును కూడా ప్రవేశపెట్టారు. అంతర్జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ సూచనల మేరకు నాడా చట్టానికి సవరణలు చేశారు.

ఎన్నికల్లేకుంటే గుర్తింపు రద్దే.. : ఎన్నికలు నిర్వహించని క్రీడా సమాఖ్యల గుర్తింపును రద్దు చేసే అధికారం ఎన్‌ఎస‌బీ కలిగి ఉంటుంది. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగినా గుర్తింపును రద్దు చేస్తారు. వార్షిక లెక్కలు సమర్పించకపోయినా, నిధుల దుర్వినియోగం చేసినా ఎన్‌ఎస్‌బీ చర్యలు తీసుకుంటుంది.

# తొలిరోజు మనదే

**ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్**
**సుదర్శన్, జైస్వాల్ అర్ధ శతకాలు**
**టీమిండియా 264/4**



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్ తొలిరోజును భారత్ మెరుగ్గా ముగించింది. బుధవారం మొదలైన ఈ మ్యాచ్‌లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 83 ఓవర్లలో 264/4 స్కోరు చేసింది. జట్టులో తనకు తిరిగి లభించిన అవకాశాన్ని సాయి సుదర్శన్ (61) తొలి అర్ధ శతకంతో సద్వినియోగం చేసుకోగా.. యశస్వి జైస్వాల్ (58) రాణించాడు. జడేజా (19), శార్దూల్ ఠాకూర్ (19) క్రీజులో ఉన్నారు. రాహుల్ (46) శుభారంభాన్ని చేజార్చుకోగా.. రిషభ్ పంత్ (37 రిటైర్డ్ హర్ట్) గాయం జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. స్టోక్స్ 2 వికెట్లు తీశాడు. టీమిండియా తరఫున పేసర్ అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేయగా.. కరుణ్ నాయర్, నితీశ్ స్థానాల్లో సుదర్శన్, శార్దూల్ జట్టులోకొచ్చారు.

జైస్వాల్, రాహుల్ ఓర్పుగా.. : ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో టాస్ గెలిచి ప్రత్యర్థికి బ్యాటింగ్ అప్పగించిన జట్టు ఇంతవరకు మ్యాచ్ గెలిచింది లేదు. కానీ, ఆకాశం మేఘావృతమై ఉండడంతో.. ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకొన్నాడు. అయితే, ఓపెనర్లు జైస్వాల్, రాహుల్ ఓర్పుగా ఆడుతూ.. భారత్‌కు చక్కని ఆరంభాన్ని అందించారు. ముఖ్యంగా జైస్వాల్ ఎంతో క్రమశిక్షణతో బ్యాటింగ్ చేశాడు. మరో ఎండ్‌లో మాత్రం రాహుల్ తనదైన శైలిలో ఆడుతూ స్కోరు బోర్డును నడిపించడంతో.. భారత్ 78/0తో లంచ్‌కు వెళ్లింది.

దెబ్బకొట్టిన ఇంగ్లండ్ : రెండో సెషన్‌లో భారత్ 71 రన్స్ చేసినా 3 కీలక వికెట్లు చేజార్చుకొంది. నిలకడగా ఆడుతున్న రాహుల్, జైస్వాల్‌తోపాటు గిల్‌ను అవుట్ చేసి ఇంగ్లండ్ పైచేయి సాధించింది. ఫిఫ్టీకి చేరువవుతున్న రాహుల్‌ను వోక్స్ క్యాచవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 94 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. బౌండ్రీలతో వేగంగా ఆడే ప్రయత్నం చేస్తున్న జైస్వాల్.. సింగిల్‌తో ఫిఫ్టీ మార్క్‌ను అందుకొన్నాడు. ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ జట్టులోకి వచ్చిన స్పిన్నర్ డాసన్ బౌలింగ్‌లో డిఫెన్స్ ఆడే క్రమంలో ఫస్ట్ స్లిప్‌లో ఉన్న బ్రూక్‌కు జైస్వాల్ క్యాచిచ్చాడు. కెప్టెన్ గిల్ (12)ను స్టోక్స్ ఎల్బీ చేశాడు. కానీ, వన్‌డౌన్ బ్యాటర్ సుదర్శన్, పంత్ రక్షణాత్మకంగా ఆడడంతో భారత్ 149/3తో టీ బ్రేక్‌కు వెళ్లింది.

ఆఖరి సెషన్‌లో 115/1 : సుదర్శన్, పంత్ ఎదురు దాడితో.. మూడో సెషన్‌లో భారత్ 115 పరుగులు రాబట్టింది. క్రీజులో కుదురుకున్నాక సాయి సుదర్శన్ వీలుచిక్కినప్పుడల్లా బౌండ్రీలు బాదాడు. క్రమంగా పంత్ తన సహజశైలిలో షాట్లు ఆడుతూ ఇంగ్లండ్ బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించే ప్రయత్నం చేశాడు. 61వ ఓవర్‌లో కార్స్ బౌలింగ్‌లో ఫ్రంట్ ఫుట్‌పై సిక్స్‌తో వావ్ అనిపించాడు. ఈ క్రమంలో జట్టు స్కోరు కూడా డబుల్ సెంచరీ మార్క్ దాటింది. అయితే, 72 పరుగుల భాగస్వామ్యంతో వీరిద్దరు జట్టును బలమైన స్థితికి చేర్చేలా కనిపించారు. కానీ, పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. జడేజా క్రీజులోకి వచ్చాడు. మరోవైపు ఫోర్‌తో కెరీర్‌లో తొలి అర్ధ శతకం నమోదు చేసిన సాయిని స్టోక్స్ వెనక్కిపంపాడు. జడేజా, శార్దూల్ మరో వికెట్ కోల్పోకుండా రోజును ముగించారు. గత 35 ఏళ్లలో ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో అరంగేట్రం చేసిన తొలి భారత క్రికెటర్‌గా అన్షుల్ కాంబోజ్. 1990లో అనిల్ కుంబ్లే తన తొలి టెస్ట్ ఇక్కడే ఆడాడు.

అన్ని ఫార్మాట్లలో కలిపి టీమిండియా టాస్ ఓడడం ఇది 14వసారి.

పంత్‌కు గాయం : 68వ ఓవర్‌లో వోక్స్ యార్కర్‌ను రివర్స్‌స్వీప్ ఆడే క్రమంలో పంత్ కుడికాలికి బంతి బలంగా తగిలింది. దీంతో నొప్పితో అతడు విలవిల్లాడాడు. కాలు వాయడంతో పాటు రక్తం రావడంతో పంత్ రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు.

ఇంజనీర్, లాయిడ్ పేరిట స్టాండ్ : భారత మాజీ ఆటగాడు ఫరూక్ ఇంజనీర్ (87), వెస్టిండీస్ లెజెండ్ క్లైవ్ లాయిడ్ (80) అరుదైన గౌరవం దక్కింది. ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలోని ఓ స్టాండ్‌కు వీరిద్దరి పేర్లు పెట్టారు. బిస్టాండ్‌కు సర్ క్లైవ్ లాయిడ్ అండ్ ఫరూక్ ఇంజనీర్ స్టాండ్‌గా నామకరణం చేశారు. టాస్‌కు ముందు స్టాండ్ ఆవిష్కరణ కార్యక్రమం జరగ్గా.. ఇంజనీర్, లాయిడ్ హాజరయ్యారు. ఇంగ్లండ్‌లో స్టాండ్‌కు ఓ భారత ఆటగాడి పేరు పెట్టడం ఇదే తొలిసారి.

స్కోరు బోర్డు : భారత్ తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) బ్రూక్ (బి) డాసన్ 58, రాహుల్ (సి) క్రాలే (బి) వోక్స్ 46, సుదర్శన్ (సి) కార్స్ (బి) స్టోక్స్ 61, గిల్ (ఎల్బీ) స్టోక్స్ 12, పంత్ (రిటైర్డ్ హర్ట్) 37, జడేజా (బ్యాటింగ్) 19, శార్దూల్ (బ్యాటింగ్) 19బీ ఎక్స్‌ట్రాలు: 12బీ మొత్తం: 83 ఓవర్లలో 264/4బీ వికెట్ల పతనం: 194, 2120, 3140, 3212 (పంత్ రిటైర్డ్ హర్ట్), 4235బీ బౌలింగ్: వోక్స్ 174431, ఆర్చర్ 162440, కార్స్ 161600, స్టోక్స్ 142472, డాసన్ 151451, రూట్ 50190.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in